# శుభోదయం

WWW.SUBHODAYAMDAILY.COM

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 206, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు ( 9491020055) సోమవారం - 07 - అక్టోబర్ - 2024


## గంటల వ్యవధిలోనే 600 మంది ఊచకోత

ఆఫ్రికా దేశంలో మారణహోమం..

ఆగస్టు 24న జరిగిన ఈ మారణహోమం ఆలస్యంగా వెలుగులోకి

బైక్‌లపై వచ్చిన ఉగ్రవాదులు కనిపించిన వారిని పిట్టల్లా కాల్చి చంపేశారు




2

## ఇజ్రాయెల్‌కు ట్రంప్ కీలక సూచన

ఇరాన్ అణు స్థావరాలను ధ్వంసం చేయాలి..

ఇజ్రాయెల్‌పై ఇరాన్ ప్రత్యక్ష దాడితో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తీవ్రరూపం

ఇరు దేశాలు పరస్పరం మిస్సైళ్లు, బాంబుల వర్షం



2

## ఎన్‌కౌంటర్‌లో 36 మంది నక్సల్స్ మృతి..

## చరిత్రలోనే అతిపెద్ద ఘటన!

మావోయిస్టులకు కోలుకోలేని దెబ్బ..

నారాయణ్‌పూర్-దంతెవాడ జిల్లా సరిహద్దులోని నెందూర్-తుల్‌తులి అటవీ ప్రాంతంలో భారీ ఎన్‌కౌంటర్



2

### సుప్రీంకోర్టు చెప్పిన తర్వాత కూడా

## రాజకీయం చేస్తున్నారు

తిరుమల లడ్డూ వ్యవహారంపై జగన్ ట్వీట్

లడ్డూ ప్రసాదంపై టీడీపీ రాజకీయాన్ని కొనసాగిస్తోందని మండిపాటు



ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైసీపీ అధినేత జగన్ మరోసారి విమర్శలు గుప్పించారు. సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసిన తర్వాత కూడా... తిరుమల లడ్డూ ప్రసాదంపై టీడీపీ రాజకీయాన్ని కొనసాగిస్తోందని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఈరోజు ట్వీట్ చేశారు. ఈ ట్వీట్ ను ఆయన బీజేపీతో పాటు వివిధ రాజకీయ పార్టీలు, ముఖ్యమంత్రులు, మాజీ ముఖ్యమంత్రులకు ట్యాగ్ చేశారు. నిన్న నిర్వహించిన మీడియా సమావేశంలో కూడా సీఎం చంద్రబాబుపై జగన్ విమర్శలు గుప్పించారు. సుప్రీంకోర్టు మీకు మొట్టికాయలు వేస్తూ తీర్పును వెలువరించిందని... అయినా సిగ్గు లేకుండా తీర్పును వక్రీకరిస్తున్నారని ఆయన మండిపడ్డారు. లడ్డూ కల్తీ వ్యవహారంలో సుప్రీంకోర్టు సీరియస్ అయిందని... అయినా అబద్ధం మీద అబద్ధం చెప్పుకుంటూ పోతున్నారని దుయ్యబట్టారు. మనిషి అన్నాక కొద్దిగానైనా దైవ భక్తి ఉండాలని అన్నారు.

# భక్తుల అభిప్రాయాలకు అనుగుణంగా సేవలు అందిస్తాం


- ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- వకుళమాత వంటశాల ద్వారా రోజుకు 1.25 లక్షల మందికి ఆహారం
- తిరుమలలో ప్రక్షాళన ప్రారంభించామన్న చంద్రబాబు



తిరుపతి: తిరుమలలో రూ.13.40 కోట్లతో నిర్మించిన వకుళామాత వంటశాలను సీఎం చంద్రబాబు నేడు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, వకుళమాత కేంద్రీయ వంటశాలను ప్రారంభించడం ఆనందంగా ఉందని తెలిపారు. రోజుకు 1.25 లక్షల మందికి అన్నప్రసాదాన్ని ఈ వంటశాల ద్వారా అందించవచ్చని వెల్లడించారు. 18 వేల మందికి అరగంటలో ఒక రకం వంటకాన్ని ఈ కిచెన్ ద్వారా అందించవచ్చని తెలిపారు. తరిగొండ వెంగమాంబ, అక్షయ, వకుళమాత వంటశాలలతో రోజుకు 3 లక్షల మందికి అన్నప్రసాదం అందించవచ్చని... శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు మెరుగైన సేవలందించేలా ఆధునిక కిచెన్ లు ఏర్పాటు చేశామని చంద్రబాబు చెప్పారు. "ఎన్టీఆర్ హయాంలో అన్నదానం ప్రారంభమైంది...

మిగతా..2లో

### తెలుగు రాష్ట్రాల్లో నాలుగు రోజులపాటు భారీ వర్షాలు



2లో

- బంగాళాఖాతంలో అల్పపీడనం..
- అల్పపీడనం ప్రభావం ఏపీ, తెలంగాణపై తీవ్రంగా ఉండనుందని ఐఎండీ హెచ్చరిక
- రాయలసీమలోని జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ
- తెలంగాణలోని పలు జిల్లాల్లో నేడు భారీ వర్షాలుంటాయన్న వాతావరణ శాఖ

## ఫామ్ హౌస్‌లపై కొనసాగుతున్న రాజకీయ రగడ..



- అక్రమమైతే నేనే కూలుస్తా..
- కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన మూసీ ప్రక్షాళన, సుందరీకరణను స్వాగతిస్తున్నా
- ఇరవై ఏళ్ల క్రితమే అన్నీ పరిశీలించి, అధికారులతో కూడా చర్చించి ఫామ్ హౌస్ నిర్మించా
- తనకు మినహాయింపులు వద్దని సీఎం రేవంత్ రెడ్డికి లేఖ

# మారనున్న హైదరాబాద్ రూపు రేఖలు..!

### హైదరాబాద్ మహానగరంలో మార్పు మార్క్

అండర్ పాస్, ఫ్లై ఓవర్ల నిర్మాణానికి అనుమతి ఇస్తూ జీవో జారీ

స్పోర్ట్స్ పాలసీపై కూడా మరింత ఫోకస్

రూ.826 కోట్లతో ఆరు జంక్షన్ల అభివృద్ధి





హైదరాబాద్ : హైదరాబాద్ మహానగరంలో మార్పు మార్క్. మూసీ ప్రక్షాళన ప్రతిష్టాకంగా చేపట్టిన తెలంగాణ ప్రభుత్వం, కేబీఆర్ పార్క్ చుట్టూ రోడ్ల విస్తరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అండర్ పాస్, ఫ్లై ఓవర్ల నిర్మాణానికి అనుమతి ఇస్తూ జీవో జారీ చేసింది. మరోవైపు స్పోర్ట్స్ పాలసీపై కూడా మరింత ఫోకస్ పెంచారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. కేబీఆర్ పార్క్ జంక్షన్ నుంచి ఐదు అండర్ పాస్ ఫ్లై ఓవర్లు, కేబీఆర్ పార్క్ చుట్టూ రేడియల్ రోడ్ల విస్తరణకు లైన్ క్లియర్ అయింది. కేబీఆర్ పార్క్ చుట్టూ 6 జంక్షన్ల అభివృద్ధికి రేవంత్ సర్కార్ ఆమోదం తెలిపింది. కెబిఆర్ పార్క్ ఎంట్రన్స్ నుండి.. జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్,

మిగతా..2లో

## మూసీ వెనక దాక్కున్న ముసుగు దొంగ ఎవరు..?

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన కేటీఆర్



హైదరాబాద్ : మూసీ నది ప్రక్షాళన పేరుతో.. పేదల జీవితాలతో ఆటాడుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఆరు గ్యారెంటీలు అమలు చేయకుండా.. రైతు రుణమాఫీ, రైతుబంధు ఎగ్గొట్టిన రేవంత్ సర్కార్‌పై కేటీఆర్ నిప్పులు చెరిగారు. రేవంత్ సర్కార్ పరిపాలనపై కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. రైతు రుణమాఫీ ఎగ్గొట్టి, మూసీలో మురికి రాజకీయాలు చేస్తున్న మురికి దొంగ ఎవరు..? అని కేటీఆర్ నిలదీశారు. రైతుబంధు ఎగ్గొట్టి, మూసీ పేదల ఉసురు పోసుకుంటున్న దుర్మార్గుడు ఎవరు..? మహిళలకు వంద రోజుల్లోనే నెలకు రూ. 2500 ఇస్తా అని చెప్పి తప్పించుకు తిరుగుతున్న మోసగాడు ఎవరు..? అవ్వ, తాతలకు నెలకు రూ. 4000 ఇస్తా అని చెప్పి ఎగ్గొట్టిన నయవంచకుడు ఎవరు..? ఆడబిడ్డల పెళ్లిళ్లకు తులం బంగారం ఇస్తా అని మాట తప్పిన దగావీరుడు ఎవరు..? మూసీ బ్యూటిఫికేషన్ పేరిట రూ. 1,500,000,000 కోట్ల లూటిఫికేషన్‌కి తెరతీసిన ఘనుడు ఎవరు..? అని కేటీఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు.

# డ్రగ్స్ డబ్బుతో కాంగ్రెస్ ఎన్నికల్లో పోటీ చేస్తోంది..

- ప్రధాని సంచలన వ్యాఖ్యలు..
- ఢిల్లీలో రూ. 5000 కోట్ల విలువైన డ్రగ్స్ రాకెట్‌లో కాంగ్రెస్ నేత
- దేశంలోని యువతను డ్రగ్స్ వైపు నెట్టాలని, ఈ దందాలో వచ్చే డబ్బులను ఎన్నికలో వినియోగించి, గెలవాలని ఆ పార్టీ కోరుకుంటోంది



వివరాలు 2లో..

ఢిల్లీ: మహారాష్ట్రలో పర్యటిస్తున్న ప్రధాని నరేంద్రమోడీ కాంగ్రెస్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇటీవల ఢిల్లీలో రూ. 5000 కోట్ల విలువైన డ్రగ్స్ రాకెట్‌లో కాంగ్రెస్ నేత ఉండటాన్ని ప్రస్తావించారు. దేశంలోని యువతను డ్రగ్స్ వైపు నెట్టాలని, ఈ దందాలో వచ్చే డబ్బులను ఎన్నికలో వినియోగించి, గెలవాలని ఆ పార్టీ కోరుకుంటోందని ఆరోపించారు. అక్టోబర్ 02న దక్షిణ ఢిల్లీలోని మహిపాల్‌పూర్‌లోని ఓ గోడౌన్‌లో ఢిల్లీ పోలీసులు 560 కిలోల కొకైన్, 40 కిలోల హైడ్రోపోనిక్



## దేవీశరన్నవరాత్రి వేడుకల్లో ఢోలు వాయించిన ప్రధాని మోదీ..

దేశవ్యాప్తంగా ఘనంగా దేవీశరన్నవరాత్రి వేడుకలు

ఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ ఈ రోజు ఉదయం మహారాష్ట్ర పర్యటనకు వెళ్లారు. దీనిలో భాగంగా నాందేడ్ చేరుకున్న ఆయనకు బీజేపీ నేత అశోక్ చవాన్ స్వాగతం పలికారు. అనంతరం ప్రధాని నేరుగా పోహరదేవీ ప్రాంతానికి వెళ్లారు. అక్కడ ఉన్న జగదాంబ ఆలయాన్ని సందర్శించారు. అక్కడి మూలవిరాట్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన మోదీ.. ఆలయంలో ఏర్పాటు చేసిన ఢోలు మోగించారు. ఆ తర్వాత సంత్ మహారాజ్, రామ్‌రావ్ మహారాజ్ సమాధి అయిన చోటును సందర్శించి నివాళులు అర్పించారు. ఇక దేశవ్యాప్తంగా దేవీశరన్నవరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్న విషయం తెలిసిందే. గడిచిన మూడురోజులుగా దేశవ్యాప్తంగా అమ్మవారి ఆలయాల్లో ఉత్సవాలు జరుగుతున్నాయి. దీంతో ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడుతున్నాయి.

## సావర్కర్‌పై వ్యాఖ్యల వివాదం..

# రాహుల్ గాంధీకి కోర్టు సమన్లు

- అక్టోబర్ 23న కోర్టు ఎదుట అక్టోబర్ 23న హాజరుకావాలి
- లండన్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో రాహుల్ గాంధీ.. సావర్కర్‌పై అభ్యంతరక వ్యాఖ్యలు
- రాహుల్ గాంధీ చెప్పినట్లు సావర్కర్ జీవితంలో అలాంటి ఘటనన జరగలేదని సత్యకి సవార్కర్ స్పష్టం



2లో

ఢిల్లీ: పరువు నష్టం దావా కేసులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి మహారాష్ట్రలోని పుణె ప్రత్యేక కోర్టు సమన్లు జారీ చేసింది. లండన్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో రాహుల్ గాంధీ.. సావర్కర్‌పై అభ్యంతరక వ్యాఖ్యలు చేసినట్లుగా ఆయన ముని మనవడు సత్యకి సావర్కర్ గత ఏడాది పుణెలోని ఓ కోర్టులో పరువు నష్టం దావా దాఖలు చేశారు. హిందుత్వ సిద్ధాంతాలకు సంబంధించి రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలకు ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేశారు. ఈ కేసును జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ కోర్టు నుంచి ఎంపీలు, ఎమ్మెల్యేల ప్రత్యేక కోర్టుకు బదిలీచేశారు. దీనిపై విచారణ జరిపిన కోర్టు అక్టోబర్ 23న కోర్టు ఎదుట అక్టోబర్ 23న హాజరుకావాలని శుక్రవారం ఆదేశించింది.

# గంటల వ్యవధిలోనే 600 మంది ఊచకోత

ఢిల్లీ: ఆఫ్రికా దేశం బుర్కినా ఫాసో లో భయానక ఘటన వెలుగు చూసింది. బర్సాలోగో పట్టణంలో అల్‌ఖైదా , ఇస్లామిక్ స్టేట్ అనుబంధ ఉగ్రసంస్థ జమాత్ నుస్రత్ అల్ ఇస్లామ్ వాల్ ముస్లిమిన్ మిలిటెంట్లు కిరాతకానికి పాల్పడ్డారు. గంటల వ్యవధిలోనే దాదాపు 600 మందిని కాల్చిపారేశారు . ఆగస్టు 24న జరిగిన ఈ మారణహోమం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బైక్‌లపై వచ్చిన ఉగ్రవాదులు కనిపించిన వారిని పిట్టల్లా కాల్చి చంపేశారు. మృతుల్లో అత్యధికంగా మహిళలు, చిన్నారులే ఉన్నట్లు అంతర్జాతీయ మీడియా పేర్కొంది. ప్రాణ భయంతో ప్రజలు పరుగులు పెట్టినా వదిలిపెట్టలేదని.. వారిని వెంబడించి మరీ కాల్పులు జరిపినట్లు తెలిపింది. ఘటన తర్వాత మృతదేహాలను సేకరించేందుకు స్థానిక అధికారులకు మూడు రోజుల సమయం పట్టినట్లు సదరు మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. తొలుత ఈ ఘటనలో 200 మంది మరణించినట్లు ఐరాస అంచనా వేసింది. కానీ, 600 మంది ప్రాణాలు కోల్పోయి ఉంటారని సమాచారం. ఆర్మీ, టెర్రరిస్టులకు మధ్య 2015 నుంచి ఘర్షణలు కొనసాగుతున్నాయి. ఈ ఘర్షణల్లో ఇప్పటి వరకూ 20 వేల మంది ప్రాణాలు కోల్పోయి ఉంటారని గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

# ఇజ్రాయెల్‌కు ట్రంప్ కీలక సూచన

ఢిల్లీ: ఇజ్రాయెల్‌పై ఇరాన్ ప్రత్యక్ష దాడితో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తీవ్రరూపం దాల్చాయి. ఇరు దేశాలు పరస్పరం మిస్సైళ్లు, బాంబుల వర్షం కురిపించుకుంటున్నాయి. దీంతో పశ్చిమాసియాపై యుద్ధ మేఘాలు అలముకున్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ అణుస్థావరాలను ఇజ్రాయెల్ ధ్వంసం చేస్తుందని తాను భావిస్తున్నట్లు తెలిపారు. నార్త్ కరోలినాలో జరిగిన అధ్యక్ష ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ట్రంప్ మాట్లాడుతూ.. ఈ విధంగా వ్యాఖ్యానించారు. ఇరాన్ అణు కేంద్రాలను ఇజ్రాయెల్ లక్ష్యంగా చేసుకుందనే అంశంపై ఇటీవలే అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ను ఓ విలేకరి ప్రశ్నించగా.. ఆయన స్పందించలేదు. ఈ క్రమంలో బైడెన్ వైఖరిని ట్రంప్ తీవ్రంగా తప్పుబట్టారు. ప్రతీకార దాడులను ఇరాన్ అణ్వాయుధ కేంద్రాలతో మొదలు పెట్టాలని ఇజ్రాయెల్‌కు ట్రంప్ సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రపంచం మొత్తానికి అణ్వాయుధాలతోనే పెను ముప్పు పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే ముందుగా ఇరాన్ అణు కేంద్రాలను ధ్వంసం చేయాలన్నారు. ఆ తర్వాత మిగతా టార్గెట్లపై ఆలోచించొచ్చన్నారు.

### ఎన్‌కౌంటర్‌లో 36 మంది నక్సల్స్ మృతి..

# చరిత్రలోనే అతిపెద్ద ఘటన!

ఢిల్లీ: మావోయిస్టులకు కోలుకోలేని ఎదురుదెబ్బ తగిలింది. నారాయణ్‌పూర్-దంతెవాడ జిల్లా సరిహద్దులోని నెందూర్-తుల్‌తులి అటవీ ప్రాంతంలో నిన్న మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన మావోయిస్టుల సంఖ్య 36కు పెరిగింది. తొలుత ఏడుగురు మృతి చెందినట్టు వార్తలు రాగా, ఆ తర్వాత ఆ సంఖ్య క్రమంగా పెరుగుతూ 36 వద్దకు వచ్చి ఆగింది. అయితే, ఈ విషయాన్ని పోలీసులు ఇప్పటి వరకు ధ్రువీకరించలేదు. మావోయిస్టు పార్టీ కాయ్-6కు చెందిన శ్రేణులే మృతి చెందారని, వీరిలో ఆ పార్టీ దండకారణ్యం రాష్ట్ర కమిటీ సభ్యుడు, విజయవాడకు చెందిన జోరిగె నాగరాజు అలియాస్ రామకృష్ణ, అలియాస్ కమలేశ్ అలియాస్ విష్ణు (52) కూడా ఉన్నట్టు తెలుస్తోంది. సాయంత్రానికి 14 మృతదేహాలను పోలీసులు గుర్తించారు. ఘటనా స్థలం నుంచి ఏకే-47, ఎస్‌ఎల్‌ఆర్ తుపాకులు వంటి 36 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. కూంబింగ్ కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.

## తెలుగు రాష్ట్రాల్లో నాలుగు రోజులపాటు భారీ వర్షాలు

హైదరాబాద్/అమరావతి: బంగాళాఖాతంలో ఏర్పడిన మరో అల్పపీడనం ప్రభావం కారణంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో రానున్న నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ కేంద్రం (ఐఎండీ) అంచనా వేసింది. అల్పపీడనం ప్రభావం ఏపీ, తెలంగాణపై తీవ్రంగా ఉండనుందని ఐఎండీ హెచ్చరించింది. నైరుతి బంగ్లాదేశ్ ప్రాంతంలో ఉపరితల ఆవర్తనం ప్రభావం కారణంగా ఉత్తర బంగాళాఖాతం, బంగ్లాదేశ్, పశ్చిమ బెంగాల్‌కు చేరువగా బంగాళాఖాతంలో ఏర్పడిందని ఐఎండీ తెలిపింది. తెలుగు రాష్ట్రాలతో పాటు పశ్చిమ బెంగాల్‌పై కూడా దీని ప్రభావం కారణంగా నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది. ఇక ఈ అల్పపీడనం ప్రభావంతో రానున్న నాలుగు రోజులు ఏపీలోని పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. కాగా, రాయలసీమలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో ఈ ప్రాంతంలోని జిల్లాలకు ఐఎండీ అధికారులు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. ఏపీలోని తిరుపతి, అన్నమయ్య, చిత్తూరు, కర్నూలు, శ్రీ సత్యసాయి, నంద్యాల, అనంతపురం, ప్రకాశం, వైఎస్ఆర్ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. ఇక తెలంగాణలోని హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, నిర్మల్, నిజామాబాద్, ఆదిలాబాద్, రంగారెడ్డి, వికారాబాద్, కామారెడ్డి, సంగారెడ్డి, మెదక్, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో ఇవాళ అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. ఆదివారం నాడు నాగర్ కర్నూల్, మేడ్చల్, యాదాద్రి భువనగిరి, నిజామాబాద్, రంగారెడ్డి, కామారెడ్డి, రాజన్న సిరిసిల్ల, హైదరాబాద్, వికారాబాద్, జోగులాంబ గద్వాల్, సంగారెడ్డి, మహబూబ్ నగర్, వనపర్తి, నారాయణపేట, మెదక్ జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది.

### సావర్కర్‌పై వ్యాఖ్యల వివాదం..

# రాహుల్ గాంధీకి కోర్టు సమన్లు

మొదటి పేజి తరువాయి

ఐదారుగురు మిత్రులతో కలిసి ఓ ముస్లీం వ్యక్తిపై దాడి చేసి తాను సంతోషించినట్లు సావర్కర్ తన పుస్తకంలో పేర్కొన్నట్లు లండన్‌లో రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. రాహుల్ గాంధీ చెప్పినట్లు సావర్కర్ జీవితంలో అలాంటి ఘటనన జరగలేదని సత్యకి సవార్కర్ స్పష్టంచేశారు. అలాంటిది ఏదీ సావర్కర్ తన పుస్తకాల్లో ఎక్కడా రాయలేదని స్పష్టంచేశారు. దురుద్దేశపూర్తకంగా రాహుల్ గాంధీ సావర్కర్‌పై ఈ వ్యాఖ్యలు చేశారంటూ అభ్యంతరం వ్యక్తంచేశారు. కోర్టు ఆదేశాల మేరకు దీనిపై విచారణ జరిపిన పూణె పోలీసులు.. సావర్కర్‌పై రాహుల్ గాంధీ అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేయడం వాస్తవమేనంటూ కోర్టుకు నివేధిక సమర్పించారు. దీన్ని పరిగణలోకి తీసుకున్న కోర్టు.. దీనిపై అక్టోబర్ 23న కోర్టుకు హాజరై వివరణ ఇవ్వాలంటూ రాహుల్ గాంధీకి సమన్లు జారీ చేసినట్లు సత్యకి సావర్కర్ తరఫు న్యాయవాది సంగ్రామ్ కోలాట్కర్ తెలిపారు.

### డ్రగ్స్ డబ్బుతో కాంగ్రెస్

# ఎన్నికల్లో పోటీ చేస్తోంది..

మొదటి పేజి తరువాయి



560 కిలోల కొకైన్, 40 కిలోల హైడ్రోపోనిక్ గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ రూ.5620 కోట్లగా అంచనా వేశారు. ఈ డ్రగ్స్ కేసులో పోలీసులు ఐదుగురిని అరెస్ట్ చేశారు. ప్రధాన నిందితుడు తుషార్ గోయల్‌కి కాంగ్రెస్ పార్టీతో సంబంధాలు ఉన్నాయని గుర్తించారు. అయితే, కాంగ్రెస్ మాత్రం అతడితో తమకు ఎలాంటి సంబంధం లేదని ప్రకటించింది. తుషార్ గోయల్ గతంలో 2022 వరకు ఢిల్లీ పీసీసీ ఆర్టీఐ సెల్ చైర్మన్‌గా పనిచేశాడనే విషయం విచారణలో వెల్లడైంది. అతడి సోషల్ మీడియా ప్రొఫైల్‌లో ఇప్పటికీ ఢిల్లీ ప్రదేశ్ కాంగ్రెస్ ఆర్టీఐ సెల్ చైర్మన్ అనే బిరుదు ఇంకా ఉంది. 2022లో పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినందుకు అతడిని పార్టీ నుంచి తొలగించినట్లు కాంగ్రెస్ పేర్కొంది. అప్పటి నుంచి ఆయనతో పార్టీకి ఎలాంటి సంబంధం లేదని పార్టీ పేర్కొంది.

### తిరుమలకు వీఐపీలు వచ్చినప్పుడు

# హడావుడి ఉండకూడదు



తిరుపతి: తిరుమలలో వీఐపీ సంస్కృతి తగ్గాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. శ్రీవారి దర్శనానికి వీఐపీలు వచ్చినప్పుడు హడావుడి కనిపించకూడదని చెప్పారు. ప్రసాదాల్లో నాణ్యత నిరంతరం కొనసాగాలని అన్నారు. తిరుమలలో ప్రశాంతతకు భంగం కలగకూడదని... కొండపై గోవింద నామస్మరణం తప్ప మరేమీ వినిపించకూడదని చెప్పారు. శ్రీవారిని దర్శించుకున్న భక్తులు సంతృప్తిగా తిరిగి వెళ్లాలని అన్నారు. తిరుమల పవిత్రతను, నమ్మకాన్ని కాపాడేలా టీటీడీ అధికారులు, సిబ్బంది పని చేయాలని చెప్పారు. ఏ విషయంలో కూడా రాజీ పడొద్దని అన్నారు. భవిష్యత్ నీటి అవసరాలకు ముందస్తు ప్రణాళికలు అవసరమని చెప్పారు. అటవీ ప్రాంతాన్ని 72 నుంచి 80 శాతానికి పైగా పెంచాలని అన్నారు. అడవుల విస్తరణకు, సంరక్షణకు ప్రణాళికతో పని చేయాలని చెప్పారు. తిరుమలలోని పద్మావతి అతిథిగృహంలో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పైవ్యాఖ్యలు చేశారు.

# రాష్ట్రంలో అన్యాయమైన పాలన కొనసాగుతోంది...

మొదటి పేజి తరువాయి



ఏ ప్రాంతంలో లేని విధంగా ఒక దేవుడి సన్నిధిలో అన్నదానం జరుగుతోంది. నాడు రెండు, మూడు వేల మందితో ప్రారంభమై నేడు 3 లక్షల మందికి అన్నదానం జరుగుతోంది. అన్నదానం, ప్రాణదానం కార్యక్రమాలను మరింత క్రమబద్ధీకరణ చేస్తాం. క్యూ లైన్ల నిర్వహణను కూడా రిగా చేపట్టాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చాం. పరిశుభ్రత, ప్రసాదం నాణ్యత, మేనేజ్ మెంట్ లో కూడా మార్పు వచ్చింది. దీంతో భక్తులు హర్షిస్తున్నారు" అని సీఎం అన్నారు.

భక్తుల అభిప్రాయాలకు అనుగుణంగా సేవలు

టీటీడీలో ప్రక్షాళన ప్రారంభించాం... రాబోయే రోజుల్లో భక్తుల నుండి అభిప్రాయం తీసుకుంటాం. ఇక్కడ అటవీపరంగా జీవ వైవిధ్యానికి చర్యలు తీసుకోవడంతో పాటు ప్రశాంత వాతావరణాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకుంటాం. తిరుమల ఎప్పుడూ భక్తులకు దివ్య క్షేత్రంగా ఉంటుంది. భక్తల మనోభావాలకు, సాంప్రదాయాలకు అనుగుణంగా తిరుమలలో ప్రసాదం ఉంటుంది. శ్రీవారి సేవకులకు కూడా కెపాసిటీ బిల్డింగ్ చేస్తాం. తిరుమలలో మళ్లీ పూర్వవైభవం తీసుకొస్తాం. దివ్యక్షేత్రం పవిత్రతకు భంగం కలగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం నుండి టీటీడీ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాం. లడ్డు ప్రసాదంతో పాటు, అన్నప్రసాదం, ఇతర ప్రసాదాల్లో రాబోయే రోజుల్లో పరీక్షలు ఉంటాయి. నేను నిద్ర లేచిన సమయంలోనైనా, నాకు కష్టం వచ్చిన ప్రతిసారి వెంకటేశ్వరస్వామిని తలచుకుంటాను. తిరుమల కొండపై పని చేసేవారు, కొండకు వచ్చేవారు పవిత్రంగా ఉండాలి. ప్రపంచంలో ఉండే హిందువుల మనోభావాలకు ఈ తిరుమల కేంద్ర బిందువు... ఆ ఏకో సిస్టం కాపాడతాం.

ఆ విషయంలో రాజీ పడేది లేదు

శ్రీవారి ప్రసాదాల నాణ్యతలో రాజీపడం. గతంలో ప్రసాదం బాగోలేదని చాలాసార్లు భక్తులు ఆందోళన చేస్తే నాటి పాలకులు పట్టించుకోలేదు. ముడిసరుకుల నుండి, ప్రసాదం బయటకు వచ్చేవరకు అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాం. వెంకటేశ్వరస్వామి లడ్డు ప్రపంచంలో ఎవరూ ఎక్కడా తయారు చేయలేకపోయారు... దీనికి పేటెంట్ కూడా ఉంది. పవిత్రమైన శ్రీవారి లడ్డు, జిలేబీ, మైసూర్ పాక్, వడకు ప్రత్యేకత ఉంది... అని చంద్రబాబు వివరించారు.

# మారనున్న హైదరాబాద్ రూపు రేఖలు..!

మొదటి పేజి తరువాయి



రోడ్ 45, ఫిలింనగర్, అగ్రసేన్ మహరాజ్ విగ్రహం, బసవతారకం లవైపు అండర్ పాస్ పై ఓవర్ల నిర్మాణం చేపడుతారు. రూ.826 కోట్లతో ఆరు జంక్షన్ల అభివృద్ధి చేపట్టనున్నారు. తొలి దశలో 421 కోట్లతో ప్యాకేజీ-1లో జూబ్లిహిల్స్ చెక్ పోస్ట్..కేబీఆర్ పార్క్ ఎంట్రెన్స్ దగ్గర జంక్షన్లను అభివృద్ధి చేస్తారు. యూసఫ్‌గూడ వైపు నుంచి రోడ్డు నెం.45 జంక్షన్ వరకు రెండు లైన్ల ఫ్లైఓవర్లను నిర్మిస్తారు. కేబీఆర్ ఎంట్రెన్స్ ముగ్ధ జంక్షన్ జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు నుంచి క్యాన్సర్ హాస్పిటల్ జంక్షన్ వరకు 2 లేన్ల అండర్‌పాస్ నిర్మిస్తారు. పంజాగుట్ట వైపు నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు వరకు మూడు లేన్ల ఫ్లైఓవర్, కేబీఆర్ ఎంట్రెన్స్ జంక్షన్ నుంచి పంజాగుట్ట వైపు మూడు లేన్ల అండర్ పాస్ ఏర్పాటు చేస్తారు. 405కోట్లతో ప్యాకేజీ-2లో.. రోడ్ నెం.45 జంక్షన్‌ను అభివృద్ధి చేస్తారు. రెండో దశలో రోడ్ నెంబర్ 45, ఫిల్మ్ నగర్ జంక్షన్ నుంచి జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్ వైపు వరకు అండర్ పాస్ నిర్మిస్తారు. జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు నుంచి రోడ్ నెంబర్-45 వరకు రెండు లైన్ల ఫ్లైఓవర్ ఫిలింనగర్ జంక్షన్ 1, అగ్రసేన్ జంక్షన్ నుంచి రోడ్ నెం.45 జంక్షన్ వరకు 2 లైన్ల అండర్‌పాస్ అభివృద్ధి చేస్తారు. ఫిలింనగర్ జంక్షన్ నుంచి అగ్రసేన్ జంక్షన్ వరకు రెండు లైన్ల ఫ్లైఓవర్ నిర్మాణంతోపాటు మహారాజా అగ్రసేన్ జంక్షన్ 1. క్యాన్సర్ హాస్పిటల్ జంక్షన్ నుంచి ఫిలింనగర్ జంక్షన్ వరకు అండర్ పాస్ నిర్మిస్తారు. ఫిలింనగర్ జంక్షన్ నుంచి రోడ్ నెంబర్-12 వరకు రెండు లైన్ల ఫ్లైఓవర్, క్యాన్సర్ హాస్పిటల్ జంక్షన్ 1. కేబీఆర్ పార్కు నుంచి అగ్రసేన్ జంక్షన్ వరకు రెండు లైన్ల అండర్ పాస్ అభివృద్ధి చేస్తారు. అగ్రసేన్ జంక్షన్ నుంచి రోడ్డు నెంబర్-10 వరకు రెండు లైన్ల ఫ్లైఓవర్ నిర్మిస్తారు. ఇప్పటికే పరిపాలన అనుమతులు వచ్చేశాయి. ఇవ పనుల వేగవంతమే తరువాయి. అండర్ పాస్ పై ఓవర్లు ,రేడియల్ రోడ్లతో కేబీఆర్ ఏరియా రూపురేఖలు ఇక మరో లెవల్‌గా మారనున్నాయి.

క్రీడాభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి ఫోకస్

మరోవైపు నగరాభివృద్ధి సహా అటు క్రీడాభివృద్ధిపై కూడా ఫోకస్ పెట్టారు సీఎం రేవంత్ రెడ్డి. హైదరాబాద్‌ను అంతర్జాతీయ క్రీడా వేదికగా తయారు చేయడం సహా క్రీడాకారులకు మరింత ప్రొత్సాహం అందించాలనే లక్ష్యంతో స్పోర్ట్స్ పాలసీపై దృష్టిసారించారు సీఎం. క్రీడాకారులకు మెరుగైన శిక్షణ అందించేలా స్పోర్ట్స్ వర్సిటీ , యంగ్ ఇండియా కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తామన్నారు. దక్షిణ కొరియా కోచ్‌లో శిక్షణ ఇప్పిస్తామన్నారు. చెప్పడమే కాదు స్పోర్ట్స్ పాలసీపై ఫుల్‌గా ఫోకస్ చేశారు సీఎం రేవంత్ రెడ్డి.

# కాకా పేదల మనిషి.. ఆయన పేదోళ్ల ధైర్యం..



హైదరాబాద్: జి.వెంకటస్వామి (కాకా) 95వ జయంతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ నుంచి జాతీయ స్థాయికి ఎదిగిన అతి కొద్దిమందిలో కాకా ఒకరు అని, గతంలో ఉన్నవారు కాకాను కాంగ్రెస్ పార్టీ కోణంలో చూశారో.. లేక ఆయన్ను ప్రజల నుంచి దూరం చేయాలనుకున్నారో తెలియదన్నారు. కాకా జయంతిని ప్రభుత్వం అధికారికంగా చేయాలని నేను అధికారులను ఆదేశించా అని, ఆనాడు తెలంగాణ ఏర్పాటు ప్రక్రియ మరుగున పడకూడదని కాకా సోనియమ్మను ఒప్పించారన్నారు. ఇప్పుడు గొప్పలు చెప్పుకుంటున్న వాళ్లు ఆనాడు ఎన్నికల్లో గెలిచేందుకు కాకా సహకారం తీసుకున్నారని, అధికారంలోకి వచ్చిన తరువాత ఆయన జయంతిని అధికారికంగా జరపకుండా విస్మరించారని ఆయన మండిపడ్డారు. కాకా పేదల మనిషి.. ఆయన పేదోళ్ల ధైర్యం అని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. 80వేల మందికి పైగా నిరుపేదలకు ఇండ్లు ఇప్పించిన ఘనత కాకాదని, ఆనాడు సింగరేణి సంస్థను కాపాడి కార్మికులకు అండగా నిలిచిన గొప్ప వ్యక్తి కాకా అని, జాతీయ స్థాయిలో నెహ్రూ ను చాచా అని పిలిస్తే.. రాష్ట్రంలో గడ్డం వెంకటస్వామిని కాకా అని ప్రజలు ఆప్యాయంగా పిలుచుకుంటారన్నారు. అంతేకాకుండా..'జాతీయ కాంగ్రెస్ కార్యాలయానికి తన ఇంటిని ఇచ్చేసిన కాంగ్రెస్ వాది కాకా.. కాకా ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత మనపై ఉంది.. రాష్ట్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయాల్లో కాకా కుటుంబ సభ్యుల పాత్ర క్రియాశీలకంగా ఉండాలన్నది పార్టీ ఆలోచన. మూసీ పరివాహక ప్రాంతాలకు ఒకటే విజ్ఞప్తి చేస్తున్నా.. ప్రభుత్వం మిమ్మల్ని అనాథలను చేయదు.. మీకు ప్రత్యామ్నాయం ఏర్పాటు చేసే బాధ్యత ప్రభుత్వానిది. మూసీ రివర్ బెడ్, బఫర్ జోన్ లో ఉన్నవారిని ప్రభుత్వం ఆదుకుంటుంది.. రెచ్చగొట్టే వారి మాటలు నమ్మొద్దు ప్రభుత్వం స్పష్టమైన విధానంతో ముందుకు వెళుతుంది.. ఫామ్ హౌస్ లను కాపాడుకునేందుకు పేదల ముసుగు అడ్డుపెట్టుకునే వారి మాటలు వినొద్దు. ఈ వేదికగా పేదలకు ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్నా.. మీ మంచి కోసమే ప్రభుత్వం ఆలోచన చేస్తోంది.. మూసీ పరివాహక ప్రాంతాల ప్రజలు ఆందోళనకు గురికావద్దు మూసీ పరివాహక పేదలను ఆదుకునేందుకు రూ.10వేల కోట్లు ఖర్చు చేయడానికైనా సిద్ధంగా ఉంది.. ఈటెల, కేటీఆర్, హరీష్ కు సూచన చేస్తున్నా.. మూసీ పరివాహక ప్రాంత ప్రజలను ఎలా ఆదుకుందామో సూచనలు ఇవ్వండి.. మా ప్రభుత్వానికి ఎవరిపై కోపం లేదు.. ప్రజలకు మేలు చేయడమే మా ప్రభుత్వ ఎజెండా.. నరేంద్ర మోదీ సబర్మతీ నదిని అభివృద్ధి చేస్తే చప్పట్లు కొట్టి గొప్పలు చెబుతున్నారు.. మరి సబర్మతిలా మూసీని అభివృద్ధి చేస్తే వచ్చిన ఇబ్బంది ఏమిటి? కాకా స్ఫూర్తితో పేదలకు మెరుగైన వసతులు కల్పిద్దాం.. కేసీఆర్, కేటీఆర్ కు నిజంగా పేదలపై ప్రేమ ఉంటే ఫామ్ హౌస్ లో కొంత భూమిని పేదలకు దానం చేయండి మీరు ఫామ్ హౌజుల్లో జమీందారుల్లా బతుకుతారు పేదలు మాత్రం మూసీ ముంపులో బతకాలా? అవసరమైతే మలక్ పేట్ రేస్ కోర్టును, అంబర్ పేట్ పోలీస్ ఆకాడమీని హైదరాబాద్ బయటకు తరలించి పేదలకు ఇండ్లు కట్టిద్దాం.. పేదోళ్లకు ఏం చేద్దామో ఆలోచన చేద్దాం ముందుకు రండి.. మీ ఆస్తులు ఇవ్వకపోయినా పరవాలేదు.. మీ అనుభవంతో ఏం చేద్దామో చెప్పండి.. అంతే కానీ.. ప్రభుత్వం ఏం చేసినా కాలకేయ ముఠాలా అడ్డుపడటం సరికాదు. ఐదేళ్లలో వాళ్లు చేసిన రుణమాఫీ కేవలం రూ.11వేల కోట్లు.. 8నెలల్లో మేం రూ.18వేల కోట్లు రైతు రుణమాఫీ చేసాం.. దయచేసి రైతులెవరూ రోడ్డెక్కొద్దు.. సమస్య ఉంటే కలెక్టర్ ను కలవండి.. సోషల్ మీడియాతో అధికారంలోకి వస్తామని కొందరు కలలు కంటున్నారు%‌‌ౌ%. సోషల్ మీడియాతో అధికారంలోకి రావడం కాదు.. వాళ్లు చర్లపల్లి జైలుకు వెళ్లడం ఖాయం..' అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

# ఫామ్ హౌస్‌లపై కొనసాగుతున్న రాజకీయ రగడ..

హైదరాబాద్: తెలంగాణలో హైడ్రా హీట్ కొనసాగుతోంది. అధికార పార్టీ నేతల ఫామ్ హౌస్‌లపై బీఆర్ఎస్ నేతలు విమర్శలు గుప్పిస్తుండటంతో.. కొందరు నేతలు క్లారిటీ ఇచ్చే పనిలో పడ్డారు. మాజీమంత్రి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి తన ఫామ్ హౌస్ ప్రభుత్వ నిబంధనల మేరకే ఉందన్నారు. ఒకవేళ ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో ఉన్నట్లయితే తానే దగ్గరుండి కూల్చివేయిస్తానన్నారు. ఇరవై ఏళ్ల క్రితమే అన్నీ పరిశీలించి, అధికారులతో కూడా చర్చించి ఫామ్ హౌస్ నిర్మించామన్నారు పట్నం మహేందర్ రెడ్డి. ఈ మధ్య సర్వే చేసి బఫర్ జోన్‌లో లేదని అధికారులు నివేదిక ఇచ్చారన్నారు. బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డి తన పేరు తెరపైకి తెచ్చి ఆరోపణలు చేస్తున్నారని, తన ఫామ్‌హౌజ్ రూల్స్‌కు విరుద్ధంగా అక్కడే కూల్చేద్దామన్నారు.

తనకు మినహాయింపులు వద్దని సీఎం రేవంత్ రెడ్డికి లేఖ

మరోవైపు సీఎం రేవంత్ తన ఫామ్ హౌస్ కూల్చివేత అంశాన్ని ప్రస్తావించడంపై కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ కేవీపీ రామచంద్రరావు స్పందించారు. కూల్చివేతల విషయంలో కాంగ్రెస్ పార్టీ నేతగా తనకు ఎలాంటి మినహాయింపులు వద్దని సీఎం రేవంత్‌కు రాసిన లేఖలో పేర్కొన్నారు. సాధారణ పౌరుడి విషయంలో చట్టం ఎలా ఉంటుందో అలాగే వ్యవహరిస్తే చాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన మూసీ ప్రక్షాళన, సుందరీకరణను స్వాగతిస్తున్నానని అన్నారు. కొంత మంది నేతలు వారి స్వప్రయోజనాల కోసమే విమర్శలు చేస్తున్నారన్నారు. మూసీ విషయంలో ప్రతిపక్షాలది మొసలి కన్నీరేనని ప్రజలందరికీ తెలుసని లేఖలో ప్రస్తావించారు. అక్రమమైతే తానే దగ్గరుండి కూలుస్తానని చెప్పారు. అధికార పార్టీ నేతలు తమ ఫామ్ హౌస్‌ల విషయంలో ప్రభుత్వానికి, విపక్షాలకు వివరణ ఇస్తుండటంలో.. ఇంకెంతమంది నేతలు ఈ జాబితాలో చేరిపోతారో అనే చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది. బీఆర్ఎస్ నేతలు పదే పదే అధికార పార్టీ నేతల ఫామ్ హౌస్‌ల గురించి ప్రస్తావిస్తుండటంతో.. ఈ అంశం మరింత ఆసక్తికరంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి.

### మనషులనే కాదు.. చివరకు దేవుళ్లను కూడా మోసం చేసిండు..

# రేవంత్‌పై కేటీఆర్ ఆగ్రహం




రంగారెడ్డి : రాష్ట్రంలోని మనషులనే కాదు.. చివరకు దేవుళ్లను కూడా సీఎం రేవంత్ రెడ్డి మోసం చేసిండని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలోని ప్రతి వర్గాన్ని రేవంత్ మోసం చేశారని కేటీఆర్ ధ్వజమెత్తారు. మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని కందుకూరులో ఏర్పాటు చేసిన రైతు ధర్నాలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. రూ. 2 లక్షల వరకు రుణాలు తెచ్చుకోండి.. డిసెంబర్ 9న మొదటి సంతకం చేసి రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తానని రేవంత్ రెడ్డి చెప్పిండు. కానీ ఇప్పటి వరకు రుణమాఫీ పూర్తి కాలేదు. రేవంత్ పరిపాలన పది నెలలు నిండేందుకు వచ్చింది.. కానీ రుణమాఫీ పూర్తిగా మాఫీ కాలేదు. సెక్రటేరియట్‌లో ప్రభుత్వ పరిపాలన యంత్రాంగం ఉంటుంది. కానీ సీఎం మాత్రం లంకె బిందెలు ఉంటాయని సెక్రటేరియట్ వెళ్లిండట. ఇలాంటోడు మన ముఖ్యమంత్రి. చివరకు కనిపించిన దేవుడి మీద ఒట్టు పెట్టి.. పంద్రాగస్టు వరకు రుణమాఫీ చేస్తా అన్నాడు. ఏ దేవుడిని విడిచి పెట్టలేదు. మనషులనే కాదు చివరకు దేవుళ్లను కూడా మోసం చేసిండు చిట్టి నాయుడు అని కేటీఆర్ మండిపడ్డారు. కందుకూరులో మనం చేసే లొల్లి దేశానికి తెలియొద్దని రేవంత్ కుట్ర చేస్తున్నాడు. సీఎం కుర్చీని కాపాడుకునేందుకు ప్రయత్నిస్తుండు. దొడ్డ వడ్లకు బోనస్ ఇస్తా అన్నాడు. ఇవాళ సన్న వడ్లకు ఇస్తా అంటుండు. రుణమాఫీ, బోనస్, రైతు బంధు పేరుతో మోసం చేసిండు. అటుకాకుండా ఇటుకాకుండా రైతుల పరిస్థితి తయారైంది. రాష్ట్రంలోని ప్రతి వర్గాన్ని రేవంత్ మోసం చేసిండు. ఇంట్లో ఇద్దరికి పెన్షన్ ఇస్తా అన్నాడు. కోడళ్లకు కూడా ఇస్తా అన్నాడు. బతుకమ్మ చీరలు లేనే లేవు. దసరా పండుగ పండుగలా లేదు. ఒకటి కాదు రెండు కాదు.. ఆరు గ్యారెంటీలు నూరు రోజులు.. ఆరునైరైనా అమలు చేస్తా అన్నాడు. ఇందిరమ్మ ఇండ్లు ఇస్తా అన్నాడు.. ఇప్పుడేమో ఉన్న ఇండ్లను కూలగొడుతున్నాడు అని కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

## కోష్మాండదుర్గ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన మానసా దేవి



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): సంతానంలో ఆటంకాలు అభివృద్ధిలో ఆటంకాలు, మొదలైన ఆటంకాలతో బాధపడేటువంటి వారు సర్ప దోషం వంటి దోసాలను సైతం నిర్మూలించగలిగే మహాశక్తి అవతారమే మానసా దేవి అని భక్తుల నమ్మకం ఉదయగిరి నియోజకవర్గం వరికుంటపాడు మండల పరిధిలోని తూర్పు రొంపి దొడ్ల గ్రామంలో చల్లా వంశస్థుల ఆధ్వర్యంలో నిర్మించినటువంటి ఆలయంలో దసరా నవరాత్రి ఉత్సవాల లో భాగంగా నాలుగవ రోజు ఆదివారం మానసా దేవి అమ్మవారిని కూస్మాండదుర్గ అలంకారంలో అమ్మవారిని భక్తులకు దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి కుంకుమార్చన, సహస్ర దీపాలంకరణ, మహా నైవేద్యం వంటి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు గోత్రనామాలతో పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలను భక్తులకు పంచిపెట్టారు. ఆలయాన్ని పలు రకాల పుష్పాలతో విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. అమ్మవారిని ప్రత్యేక పుష్పాలతో అలంకరించారు. అదేవిధంగా వరికుంటపాడు లోని సాయినాధుని ఆలయంలో కనకదుర్గమ్మ అమ్మవారిని మహాలక్ష్మిదేవి అలంకారంలో భక్తులకు దర్శనం కల్పించారు. అదేవిధంగా నాగర్పమ్మ ఆలయంలో అమ్మవారిని సంతాన లక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.

## రాష్ట్ర ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన
# మారి టైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య



టంగుటూరు, (శుభోదయం న్యూస్ ): ఆంధ్ర ప్రదేశ్ మారి టైం బోర్డ్ చైర్మన్ గా తన పదవీ స్వీకరణ మహోత్సవానికి రాష్ట్రంలోని నలుమూలల నుండి హాజరై, సోదర భావంతో తనను మనస్ఫూర్తిగా ఆశీర్వదించిన వివిధ శాఖల మంత్రివర్యులకు, వివిధ నియోజకవర్గాల శాసనసభ్యులకు, పార్లమెంట్ సభ్యులకు, వివిధ శాఖల కార్పొరేషన్ల చైర్మన్ లకు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులకు ప్రధానంగా కొండపి నియోజకవర్గ ప్రజానీకానికి తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు, మారి టైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మన్నేటి



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్):నూతనంగా నిర్మించినటువంటి శ్రీ పద్మావతి శ్రీ గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం ఉదయగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ప్రస్తుత తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకట్ రెడ్డి జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి ముందు టెంకాయలు కొట్టి అర్చకులు గోత్రనామాలతో పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గం లోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో పాడి పంటలతో హాయిగా ఉండాలని మనసారా ఆ దేవదేవుడు వెంకటేశ్వర స్వామిని ప్రార్థించాను అన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు శ్రీ వెంకటేశ్వర స్వామి చిత్రపటంతో మన్నేటి వెంకటరెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో పామూరు అయ్యప్ప స్వామి ఆలయ చైర్మన్ గుత్తి రాజా, గంగిరెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరెడ్డి, నారాయణరెడ్డి, పావులూరి వెంగయ్య, గంగాధర్, జనసేన పార్టీ అధ్యక్షులు రసూల్ ,మట్ల వెంకటేష్, అంకయ్య తదితరులు మన్నేటి వెంకట్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి పూజల్లో పాల్గొన్నారు.

## శ్రీశ్రీ మిట్టపాలెం నారాయణస్వామి సన్నిధిలో
# బోయళ్ళ, వరికూటి ప్రత్యేక పూజలు



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): ప్రముఖ పుణ్యక్షేత్రం కనిగిరి నియోజకవర్గం సి ఎస్ పురం మండలంలోని మిట్టపాలెం లో వెలిసివున్న శ్రీ శ్రీ నారాయణ



స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన సి ఎస్ పురం మండలం మాజీ సింగిల్ విండో చైర్మన్, ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి, టిడిపి నాయకులు బోయళ్ళ నారాయణరెడ్డి, టిడిపి యువ నాయకులు వరికూటి హనుమంతరావు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి వారిరువురికి వేద ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేశారు.

## వాసవి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆర్యవైశ్య ప్రముఖులు



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో వెలసి ఉన్న ఆర్యవైశ్య కులదేవత శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో దసరా నవరాత్రులు సందర్భంగా వాసవి



మాతకు విశిష్ట పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆర్యవైశ్య ప్రముఖులు విశ్వనాధుని సత్యనారాయణ దంపతులు, కొండేటి సురేష్ దంపతులు, శ్రీరామ్ లక్ష్మణ దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ చైర్మన్ ఏల్చూరి బాలకొండలరావు మరియు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో దసరా నవరాత్రి వేడుకలు వైభవంగా జరుగుతున్నవి.

## రాష్ట్ర టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీకి శుభాకాంక్షలు తెలిపిన జనసేన పార్టీ నాయకులు!



టంగుటూరు, (శుభోదయం న్యూస్): ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన నూకసాని బాలాజీని కలసి జనసేన పార్టీ నాయకులు ప్రత్యేక శు భాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో చీరాల శాసనసభ్యులు ఎం కొండయ్య, జనసేన పార్టీ టంగుటూరు మండల అధ్యక్షులు కందుకూరి రాంబాబు, జనసేన ఉమ్మడి ప్రకాశం అధ్యక్షులు షేక్ రియాజ్, ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్, గోకరాజు, మదన్, రాజేంద్ర సాయి, అంకమ్మ తదితరులు శు భాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

## రాష్ట్ర మారి టైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్యకి శుభాకాంక్షలు తెలిపిన - జనసేన నాయకులు కందుకూరి రాంబాబు



టంగుటూరు, (శుభోదయం న్యూస్): ఆంధ్ర ప్రదేశ్ మారి టైం బోర్డు చైర్మన్ గా నూతన బాధ్యతలు స్వీకరించిన దామచర్ల సత్యను, టంగుటూరు మండల జనసేన పార్టీ అధ్యక్షులు కందుకూరి రాంబాబు కలిసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ ఆయన మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నామన్నారు.

## త్వరితగతిన ఓవర్ బ్రిడ్జిల నిర్మాణాలు చేపట్టాలి - సిపిఎం డిమాండ్





టంగుటూరు, (శుభోదయం న్యూస్): పొందూరు కొణిజేడు గ్రామాల మధ్య గల ఇనగలేరుపై మరియు పొందూరు నిడమనూరు గ్రామాల మధ్య గల మంగలి వాగుపై ఓవర్ బ్రిడ్జి నిర్మాణాలు త్వరితగతిన చేపట్టి, ప్రజల వేతలు తీర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు సిపిఎం నాయకులు తెలిపారు. పొందూరు గ్రామ సిపిఎం 15వ మహాసభలు ఆదివారం జరిగాయి. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు టి రాము, టంగుటూరు మండల కన్వీనర్ వి మోజెస్, పార్టీ శ్రేణులు పాల్గొనడం జరిగింది. పొందూరు గ్రామ సిపిఎం కార్యదర్శిగా వేజెండ్ల సింగయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేజెండ్ల వెంకటరత్నం, ముప్పరాజు రమేష్, పాపినేని వెంకటేశ్వర్లు, వేజెండ్ల సుబ్బారావు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఉపాధ్యాయులే సమాజ నిర్దేశకులు
## గురుబ్రహ్మ అవార్డు గ్రహీత గుండ్రా. మనోజ్ కుమార్





ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్):ఉపాధ్యాయ వృత్తి లో విశేష సేవలందిస్తున్న దుత్తలూరు నివాసి గుండ్రా. మనోజ్ కుమార్ కు మరో ప్రతిష్టాత్మక పురస్కారం లభించింది. అక్టోబర్5 అంతర్జాతీయ ఉపాధ్యాయ ది న్ో త్ ్స ఎా న్ి పురస్కరించుకొని గోదావరి టాలెంట్ టెస్ట్ సంస్థ వారి ఆధ్వర్యంలో " గురుబ్రహ్మ పురస్కారాలు - 2024 " శనివారం రాజమండ్రి లో ఘనంగా నిర్వహించారు. గోదావరి టాలెంట్ టెస్టు సంస్థ వారు ప్రతి సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలో అంకితభావంతో పనిచేస్తున్న ఆదర్శ ఉత్తమ గురువులకు ఈ పురస్కారాలను ప్రధానం చేస్తున్నట్లు వెల్లడించారు. 2024 -25 విద్యాసంవత్సరం కి గాను రాష్ట్ర వ్యాప్తంగా 121 మంది ఆదర్శ గురువులకు సత్కార సమారోహం చేశారు. ఈ పురస్కారాన్ని నెల్లూరు జిల్లా దుత్తలూరు గ్రామానికి చెందిన జాతీయ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత శ్రీ గుండ్రా. మనోజ్ కుమార్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ కె. వాసుదేవరావు ముఖ్య అతిథులు పాల్గొని పురస్కార గ్రహీతలను ప్రశంసించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గుండ్రా.మనోజ్ కమార్ ఈ పురస్కారం అందుకోవడం పట్ల ఆనందానుభూతిని వ్యక్తం చేస్తూ " ఆధునిక ప్రపంచంలో సమాజ గతిని మార్చగల ఏకైక శక్తి ఉపాధ్యాయులకే ఉంటుందని చెప్పారు. అంకితభావంతో విద్యార్థులకు చదువుతో పాటు జీవిత గమనాన్ని కూడా నేర్పాలని ఆయన తెలిపారు. సమాజంలో ఉపాధ్యాయుని పాత్ర విశిష్ట మైనదని తెలిపారు. సమాజంలో ఒక ఉపాధ్యాయుడిని భగవంతుని తర్వాతి స్థానంలో గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.ఈ అవార్డును తనకు ఓనమాలు నేర్పిన గురువులకు అంకితమిస్తున్నానని చెప్పారు." ఈ విశేష ఘనతను అందుకున్న మనోజ్ కుమార్ ను అందరూ అభినందిస్తున్నారు.ఆయన కృషి మరింతగా కొనసాగి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని అందరూ కోరుకుంటున్నారు.

## నవరాత్రి ఉత్సవం.. ఆధ్యాత్మిక వైభవం - అన్నపూర్ణేశ్వరి.. అభయ ప్రదాయిని





రెంటచింతల(శుభోదయం న్యూస్): మండలంలోని పలు ఆలయాల్లో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మండపాలు, ఆలయాల్లో అమ్మవారిని ఆదివారం వివిధ రూపాల్లో అలంకరించారు. భక్తులు విశేషంగా తరలివచ్చి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పలు ఆలయాలు విద్యుత్ దీప కాంతులతో శోభాయమానంగా వెలుగొందుతున్నాయి. రెంటచింతలలోని కన్యకా పరమేశ్వరి ఆలయం, జంక్షన్లోని దుర్గ గుడిలో జగజ్జనని అన్నపూర్ణగా అలంకరించారు. ఆది భిక్షువైన ఈశ్వరుడికి భిక్ష పెట్టిన దేవత అన్నపూర్ణ. సకల శుభాలను కలిగించే ఆ తల్లిని కొలిచిన వారికి ఆకలి బాధలు ఉండవని ప్రతీతి .అమ్మవారు చేతిలో రసపాత్రను ధరించి ఎరుపు,పసుపు, నీలం రంగు దుస్తుల్లో అన్నపూర్ణగా కొలువై దర్శనమివ్వగా అర్చనలు,అభిషేకాలు నిర్వహించారు. లలితా సహస్రనామ పారాయణం అనంతరం మహిళలు కుంకుమార్చనలు చేశారు. అమ్మవారికి ప్రీతికరమైన పూలు, పండ్లు, నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా రామాలయంలో దుర్గాదేవిని ధనలక్ష్మి అలంకరణతో, రెవెన్యూ కార్యాలయం సమీపంలోని చౌడేశ్వరి ఆలయం, వెంకటేశ్వర స్వామి ఆలయాల్లో ఉత్సవ మూర్తులను లలితా త్రిపుర సుందరిగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అర్చకులు ఓరుగంటి మారుతి శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నదాన కార్యక్రమాలు జరిగాయి.

## పార్క్ కు వట్టే రాజ్ కుమార్ పేరు నామకరణం
## పార్క్ లును శుభ్రంగా ఉంచుకోవాలి : బొండా ఉమా



విజయవాడ (శుభోదయం న్యూస్ )సెంట్రల్ రిపోర్టర్ : 63వ డివిజన్ ఉడుకాలని ఈ యూ ఎస్ పార్క్ వట్టే రాజ్ కుమార్ పేరును నామకరణం చేసి ప్రారంభోత్సవానికి సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు, పాల్గొని పార్కును ప్రారంభించి విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసి, వాకింగ్ ట్రాక్ ను పరిశీలించడం జరిగినది. పార్క్ అంటే మన నగర జీవితంలో ఒక ఆశ్రయం,ఇది పచ్చదనం, ప్రశాంతత మరియు వినోదానికి ఒక ప్రత్యేకమైన స్థలం, పార్క్లు మనకు స్వచ్ఛమైన గాలిని పీల్చుకోవడానికి, వ్యాయామం చేయడానికి, ఆడుకోవడానికి మరియు ప్రకృతిని ఆస్వాదించడానికి అనువైన ప్రదేశాలు అని. పార్కులు మన



శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి, వ్యాయామం చేయడం, ప్రకృతిని ఆస్వాదించడం వల్ల మనం ఆరోగ్యంగా ఉంటాము అని. సామాజిక జీవితం పార్కులు మనకు మన స్నేహితులు మరియు కుటుంబ సభ్యులతో కలిసి సమయం గడపడానికి అవకాశం ఇస్తాయి,పర్యావరణం పార్కులు పర్యావరణానికి చాలా ముఖ్యమైనవి,ఇవి గాలిని శుద్ధి చేస్తాయి, వర్షపు నీటిని నిల్వ చేస్తాయి మరియు జీవవైవిధ్యాన్ని పెంచుతాయి అని. సెంట్రల్ నియజకవర్గ ప్రజలు పార్కులను శుభ్రంగా ఉంచండి చెత్తను చెత్త బుట్టలో వేయండి,వృక్షాలను నాటండి పార్కులలో మరింత ఎక్కువ చెట్లను నాటి పచ్చదనాన్ని పెంచండి,పార్కులను రక్షించండి పార్కులను కాపాడటానికి ప్రభుత్వం మరియు స్వచ్ఛంద సంస్థలు శుభ్రంగా ఉంచడానికి ఎంతగానో కృషి చేస్తున్నాయని సెంట్రల్ నియోజకవర్గంలో తాము తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నో చోట్ల మొక్కలు నాటి కాలుష్యాన్ని దూరం చేయడానికి నిరంతరం పనిచేస్తున్నామని, ప్రతి ఒక్కరూ తమ ఇంటి ముందు రోడ్ల పక్కన మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని ఈ సందర్భంగా బోండా ఉమా కోరారు.టిడిపి రాష్ట్ర కార్యదర్శి, సెంట్రల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ నవనీత సాంబశివరావు, డివిజన్ అధ్యక్షులు లబ్బ వైకుంఠం,లబ్బ దుర్గా,బత్తుల కొండ,కోలా శ్రీను,వట్టే వేంకటేశ్వర రావు, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యాపారస్తులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుంది : బొండా ఉమా




విజయవాడ (శుభోదయం న్యూస్ )సెంట్రల్ రిపోర్టర్ : ఎస్ కన్వెన్షన్ నందు ఎక్సపో 2024 కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు పాల్గొని రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి మెగా ఫుడ్ బిజినెస్ ఎక్స్ పోలు ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించడం జరిగింది. హోటల్ లో నిర్వాహనకు లేటెస్ట్ టెక్నాలజీ తో కూడిన కిచెన్ పరికరాలు అందుబాటులో తెచ్చుకొని అభివృద్ధి బాటలో పయనించాలని, ఇలాంటి ఎక్స్ పోలు నిర్వహణ వల్ల కొత్త ఆవిష్కరణలు ప్రజలకు తెలియజేయడానికి ఎంతగానో ఉపయోగపడతాయని, బిజినెస్ ఎక్స్ పోలు నిర్వహిస్తే యువతకు ఉపాధి కలిగే అవకాశం ఉంటుందని తెలియజేయడం జరిగింది..వ్యాపారస్తులకి ఏ ఇబ్బంది వచ్చినా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు అండగా ఉంటారు అని బొండా ఉమ హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో క్రియేటర్స్ ఈవెంట్ ఆర్గనైజర్ యు రేణుకా దేవి, పిఎస్ శివకుమార్, ఏపీ హోటల్ అసోసియేషన్స్ ప్రెసిడెంట్ ఆర్ వి స్వామి, ఏపీ క్యాటర్స్ అసోసియేషన్స్ ప్రెసిడెంట్ వరదరాజులు, ఏపీ ఫెడరేషన్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ అధ్యక్షులు వక్కలగడ్డ భాస్కర రావు, మరియు విజయవాడ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు గద్దం రవి, తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ ఆయకట్టు ద్వారా
## ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ప్రతి ఎకరాకు సాగునీరు

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి శ్రీ గొట్టిపాటి రవికుమార్



సంతమాగులూరు, (శుభోదయం న్యూస్): నియోజకవర్గంలో 35 కి.మీ. మేర ప్రవహిస్తూ లక్షా 80 వేల ఎకరాలకు నీళ్లు అందించే అద్దంకి బ్రాంచ్ కెనాల్ 18/0 ను ఎన్నెస్పీ అధికారులతో కలిసి మంత్రిగారు పరిశీలించారు. ఈ సందర్భంగా తక్షణమే నీరు వృధాగా పోకుండా కాలువలో పేరుకు పోయిన కంప, సిల్ట్



పూడికను తీయించాలని, అలాగే కాలువ అంతటా తిరిగి షట్టర్లకు రిపేర్లు చేయించాలని, షట్టర్లు లేని చోట కొత్తగా షట్టర్లు ఏర్పాటు చేయించాలని, కాలువ పరివాహక ప్రాంతంలో జింగిల్ క్లియరెన్స్ పనులు పూర్తి చేయాలని ఎన్నెస్పీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ అద్దంకి బ్రాంచ్ కెనాల్ ద్వారా ఎగువ పొలాలకు సైతం నీరు అందించాలని, పర్చూరుకు సైతం సాగునీరు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని మంత్రి తెలిపారు.ఈ సందర్భంగా పోలిరెడ్డిప్రాజెక్టుపై స్పందిస్తూ..పెండింగ్‌లో ఉన్న భూసేకరణ, నిర్వాసితుల సమస్యలను పరిష్కరించి వచ్చే ఏడాది కల్లా కొలుసుపాడు రిజర్వాయర్‌ను నీళ్లతో నింపుతామని, ఆగిపోయిన భవనాసీ రిజర్వాయర్ పనులను రీఎస్టిమేట్ చేసి పునః ప్రారంభిస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఇక గుండ్లకమ్మ ప్రాజెక్ట్ గేట్లు విరిగిపోతే గత ప్రభుత్వం రిపేర్ చేయించలేకపోయిందని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటికే 10 గేట్లు ఏర్పాటు చేసామని, ఇంకో 2 గేట్లు కూడా త్వరలో ఏర్పాటు చేసి, త్వరలోనే గుండ్లకమ్మ రిజర్వాయర్‌ను ద్వారా 90 వేల ఎకరాలకు నీళ్లు అందిస్తామని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో ఎన్నెస్పీ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## రామగుండంలో ప్రారంభం కానున్న విద్యుత్ ప్లాంట్ లో
## యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాను

రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్



రామగుండం, అక్టోబర్06, (శుభోదయం న్యూస్): అన్ని వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామగుండం శాసనసభ్యులు శ్రీ రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ గారు




అన్నారు. ఈ మేరకు రామగుండం కార్పొరేషన్ 20వ డివిజన్ రైల్వే స్టేషన్ ఏరియా లో ఇటీవల నిర్మించిన మస్జిద్ ఏ ఉమర్ ఫరూఖ్ మసీదును ఎమ్మెల్యే చేతుల మీదుగా ముస్లిం మత పెద్దల ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మసీదులోని మత పెద్దలను ఆప్యాయంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి హయాంలో అన్ని వర్గాల ప్రజల ఆర్థిక అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామన్నారు. సామాజిక, ఆర్థికంగా, రాజకీయంగా ప్రతి ఒక్కరు ఎదగాలని ఆయన సూచించారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ ప్రాంతంలో ప్రారంభం కానున్న విద్యుత్ ప్లాంట్ లో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు అందిస్తామన్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న ప్రతి ఒక్కరూ ఆప్యాయత అనురాగాల మధ్య కలిసిమెలిసి ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలతోపాటు స్థానిక కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్, మాజీ కార్పొరేటర్ ఈసంపల్లి అంజుల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సిరిశెట్టి సతీష్, పార్టీ నాయకులు, మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు, కార్యకర్తలు ఉన్నారు.

## ప్రభుత్వ భూమి ఆక్రమణ, తొలగించిన అధికారులు




వెంకటాపురం, (శుభోదయం న్యూస్): ములుగు జిల్లా నుగురు వెంకటాపురం మండలంలో ఈరోజు బిసి మర్రి గూడెం పంచాయతీ గల సర్వే నంబర్ 4 రంగరాజపురం కాలనీ గల ప్రభుత్వ భూమిని ఆ ప్రజలు భూమిని ఆక్రమించడం జరిగింది. ఈ సంఘటన ఘటన స్థలానికి చేరుకొని మండల రెవెన్యూ తాసిల్దార్ ప్రభుత్వ భూమిలో ఇల్లు వేసిన వాటిని జేసిబితో ధ్వంసం ధ్వంసం చేసి తొలగించారు ఆ సంఘటన స్థలానికి చేరుకున్న సర్వేనెంబర్ 4 ఆ భూమిని ఎవరైనా ఆక్రమించినచో వాళ్లని కఠిన శిక్షణ వేయబడును బోర్డు కూడా వేయడం జరిగింది సంఘటన స్థలానికి చేరుకున్న రెవిన్యూ ఆఫీసర్ ఆర్ ఐ మల్లయ్య కే నరేష్ వెంకన్న గ్రామస్తులు గ్రామ ప్రజలు పెద్దలు దీంట్లో పాల్గొనడం జరిగింది.

## అరచేతిలో ఆరు అంగుళాల అద్భుత బతుకమ్మను రూపొందించి....

ఆడపడుచులకు అంకితమిచ్చిన రామకోటి రామరాజు

1000కీ పైగా బంగారం, వెండి వర్ణం గల పూసలతో బతుకమ్మ



హైదరాబాద్, (శుభోదయం న్యూస్): బతుకమ్మ పండుగను పురస్కరించుకొని అరచేతిలో ఆరు అంగుళాల బతుకమ్మను బంగారం, వెండి వర్ణం గల పూసలను వెయ్యికి పైగా ఉపయోగించి అత్య అద్భుతంగా తయారుచేసి ఆదివారం నాడు రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి తెలిగింటి ఆడపడుచులకు అంకితమిచ్చారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజుఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రకృతి అందించే పండుగ, మన సాంస్కృతీ, సాంప్రదాయాలు తెలిపే గొప్ప పండుగ మన బతుకమ్మ పండుగ అన్నారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు, జీవన విధానానికి ప్రతీకగా నిలిచేదే బతుకమ్మ పండుగన్నారు.

## సామాన్యుడికి ధర పుట్టిస్తున్న
## కూరగాయల ధరలు ఏకంగా రూ.100కు చేరువలో



విజయవాడ (శుభోదయం న్యూస్ )వెస్ట్ రిపోర్టర్ : అకాల వర్షాల వలన మార్కెట్లో కూరగాయల ధరలు ఆకాశన్నంటుతున్నాయి.దీంతో పేద,మధ్య తరగతి ప్రజలపై పెను భారం పడుతోంది. వారి స్తోమతలో కూరగాయలు కొనలేని పరిస్థితి నెలకొంది.మరోవైపు నిత్యావసర వస్తువుల ధరలు సైతం విపరీతంగా పెరగడంతో పూట గడవని స్థితిలో ఉన్నారు. ఇప్పుడు కూరగాయాల ధరలు పెరగడంతో జనాలు ఒక్కసారిగా అవాక్కవుతున్నారు.కొందరైతే కూరగాయాల కొనేందుకు ధైర్యం రాక ఉట్టిచేతులతో ఇంటి దారి పడుతున్నారు. ధరలు ఎప్పుడు తగ్గుతాయా? అని ఆశగా ఎదురుచూస్తున్నారు.వర్షాల వలన దిగుబడి తగ్గడమే ఇందుకు కారణంగా తెలుస్తోంది. ఈ క్రమంలో కూరగాయాల ధరలు ఏకంగా రూ.100కు చేరువలో ఉన్నాయి. ఇప్పటికే టమోటా రూ.100 పలుకుతోంది. ఏపీ, తెలంగాణలో గత వారం ఉల్లి కేజీ రూ.60 ఉండగా.. ఇప్పుడు రూ.80కి చేరింది. టమోటా గతవారం కేజీ రూ.50 నుంచి60 మధ్యలో ఉండగా, కొన్ని ప్రాంతాల్లో రూ.100 పలుకుతుండగా.. మరికొన్ని ప్రాంతాల్లో రూ.80 నుంచి 90 మధ్య పలుకుతోంది. దసరా పండుగ నాటికి అన్ని కూరగాయాలు రూ.100 చేరువ కావొచ్చని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

## గోదావరిఖని పార్టీ కార్యాలయంలో
## సింగరేణి నిరసన దీక్షను చేపట్టిన బి ఆర్ ఎస్, టీబీజీకేఎస్



రామగుండం, అక్టోబర్06, (శుభోదయం న్యూస్) : సింగరేణి కార్మికులకు 2023-24 వార్షిక సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నికర లాభాలు 4701 కోట్ల పై 33% వాటా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని యాజమాన్యాన్ని డిమాండ్ చేస్తూ ఈరోజు గోదావరిఖని టీబీజీకేఎస్ కేంద్ర కార్యాలయం ఆవరణలో సింగరేణి నిరసన దీక్షను భారత రాష్ట్ర సమితి తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం సయుక్త ఆధ్వర్యంలో చేపట్టడం జరిగిందిమాజీ మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్ గారి నేతృత్వంలో దీక్షను చేపట్టడం జరిగింది



ప్రకటించిన నికర లాభాలు 4701 కోట్ల నుంచి 2289 కోట్లు కోత విధించి కేవలం 2412 కోట్లపై 33% వాటా అని ప్రకటించడానికి వ్యతిరేకంగా కార్మికులకు వాస్తవ నికర లాభాలపై 33% వాటా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారి పాలనలో ప్రగతి పదంలో పయనించి రా సింగరేణి నేడు తమ రక్తాన్ని చేపట్టగా మార్చి సంస్థను లాభాల బాటలో నడిపిస్తున్న సింగరేణి కార్మికులను కాంగ్రెస్ ప్రభుత్వం నయవంచనకు గురి చేస్తుందని బీఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ విమర్శించారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. అలాగే సింగరేణికి వచ్చిన నికర లాభాల నుండి 33శాతం కార్మికులకు చెల్లించకుండా కేవలం 16శాతం మాత్రమే కార్మికులకు చెల్లించి కార్మికులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. స్వయంగా ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మీడియా సమావేశంలో సింగరేణి లాభాల వాటను ప్రకటించారని దాని ప్రకారమే కార్మికులకు లాభాల వాటా చెల్లించాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. సింగరేణికి 4వేల 7వందల 1 కోటి రూపాయల నికర లాభాలు వస్తే 24వందల 12 కోట్ల రూపాయలను మాత్రమే కార్మికులకు పంచారని అన్నారు. మిగతా డబ్బులను ప్రభుత్వం ఎందుకు పక్కన పెడుతుందని దేనికి ఖర్చు చేస్తారని ఆయన ప్రశ్నించారు. దీంతో లాభాల వాటలో సింగరేణి కార్మికులు ఎంతో నష్టపోతున్నారని పేర్కొన్నారు. గతంలో కంటే సింగరేణికి అధిక లాభాలు ఎక్కువ వచ్చినప్పటికీ ప్రభుత్వం కార్మికులకు చెల్లించడం లేదన్నారు. ఇప్పటికే అన్ని వర్గాలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ సింగరేణి కార్మికులను కూడా మోసం చేస్తుందన్నారు. గతంలో అధికారంలో ఉన్న సమయంలో ఎవరు ఎటువంటి కార్యక్రమాలు చేసిన ఎవరిని మేము ఇబ్బంది పెట్టలేదని తెలిపారు. కార్మిక క్షేత్రంలో కార్మికులకు జరిగిన అన్యాయంపై ప్రశ్నించడానికి కార్యక్రమాన్ని నిర్వహిస్తే పోలీస్ యంత్రాంగం చేయొద్దు అని అడ్డుకుంటుందని, మరి అన్యాయం జరిగింది అని చెప్పడానికి ఎవరిని ప్రశ్నించాలని మాజీ మంత్రి డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ఉపముఖ్యమంత్రి ప్రకటించిన విధంగా నికర లాభాల వాటాలో నుంచి 33శాతం సింగరేణి కార్మికులకు వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్, బాల్క సుమన్,కోవా లక్ష్మి,నడిపెల్లి దివాకర్ రావు, పుట్ట మధుకర్, టీబీజీకేఎస్అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపు కృష్ణ, జనరల్ సెక్రెటరీ కేతిరెడ్డి సురేందర్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామ్మూర్తి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమరయ్య, అధికార ప్రతినిధి పర్లపల్లి రవి, కేంద్ర ఉపాధ్యక్షులు బడికల సంపత్, ఆర్ జి వన్ ఉపాధ్యక్షులు వడ్డేపల్లి శంకర్,ఆర్.జి 2 ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్, ఆర్ జి త్రీ ఉపాధ్యక్షులు నాగెల్లి సాంబయ్య, పెట్టెం లక్ష్మణ్, మేడిపల్లి సంపత్, మల్రాజు శ్రీనివాసరావు, బడితెల సమ్మయ్య, ఎల్.వెంకటేష్, పొలాడి శ్రీనివాసరావు, ఐ.సత్యం,శేషగిరి, బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ రాజా రమేష్, నడిపెల్లి విజిత్ రావు, జే రవి, ఎం రాజేశం, కార్పోరేటర్ గాదం విజయ, కృష్ణవేణి,సోమారపు విజయలక్ష్మి, కవితా సరోజిని, సంధ్యారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన గొట్టిపాటి



సంతమాగులూరు, (శుభోదయం న్యూస్): మండలంలో మక్కనవారిపాలెం గ్రామంలో ఇటీవల పాము కాటు గురైన దండ సుబ్బారావు కుటుంబం ని ఆదివారం మంత్రి గొట్టిపాటి రవి కుమారు ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే ఇటీవల మృతి చెందినటువంటి పచ్చగా హనుమంతరావు కుటుంబాన్ని పరామర్శించి ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. అలాగే రోడ్డు ప్రమాదంలో గాయపడిన శ్రీనివాసరావు కుటుంబాన్ని పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట గ్రామ నాయకులు మక్కన జగదీష్, మక్కెన శ్రీనివాసరావు గోరంట్ల ఎల్లమంద, దండా పెద్ద శ్రీనివాసరావు, గరివిడి మల్లికార్జునరావు తదితరులు ఉన్నారు.

## ప్రపంచంలోనే అతిపెద్ద అపార్ట్‌మెంట్.. 20వేల మంది నివాసం!



'రీజెంట్ ఇంటర్నేషనల్'.. ప్రపంచంలోనే అతిపెద్ద అపార్ట్‌మెంట్. చైనాలోని కియాన్‌జియాంగ్ సెంచరీ నగరంలో ఉంది. 675 అడుగుల ఎత్తైన ఈ బహుళ అంస్తుల భవనం చైనాలోనే అద్భుత కట్టడంగా నిలుస్తోంది.39 అంతస్తులతో 'ఎస్' ఆకారంలో ఉన్న ఈ నిర్మాణం విస్తీర్ణం 14 లక్షల చదరపు మీటర్లు. గరిష్ఠంగా 30 వేల మంది నివసించేందుకు వీలుగా దీన్ని నిర్మించారు.ఇంత భారీ నివాసమైనప్పటికీ వసతులకు మాత్రం ఎటువంటి కొదవ లేదట. ఎలాంటి అవసరం వచ్చినా ఆ ప్రాంగణం నుంచి బయటకు వెళ్లనవసరం లేదు. షాపింగ్ మాల్స్, రెస్టారంట్లు, స్కూళ్లు, ఆసుపత్రులు, వినోద కార్యక్రమాలు.. ఇలా సకల సౌకర్యాలు అక్కడే ఉన్నాయి. ఫిట్‌నెస్ సెంటర్లు, ఫుడ్ కోర్టులు, స్విమ్మింగ్ పూల్స్, నిత్యవసర దుకాణాలు, సెలూన్లతోపాటు ఎంతో ఆహ్లాదకరమైన పార్కులు కూడా ఉండటం విశేషం. ఇప్పటికే 20 వేల మంది నివాసం ఉంటుండగా.. మరో 10 వేల మందికి సరిపడా ఏర్పాట్లు ఉన్నాయి. విస్తీర్ణాన్ని బట్టి ఇక్కడ రూ.18 వేల నుంచి రూ.50 వేల వరకు అద్దె ఉన్నట్లు స్థానిక మీడియా పేర్కొంది.రీజెంట్ ఇంటర్నేషనల్ పేరుతో ఉన్న ఈ భవనం 2013లోనే ప్రారంభమైనప్పటికీ.. దీనికి సంబంధించిన వీడియో ఇటీవల సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వేలాది మంది ఒకేచోట నివసించే విధంగా చేపట్టిన ఈ అత్యాధునిక భవన నిర్మాణం అద్భుతమని, ఆర్కిటెక్టుల ప్రతిభకు నిదర్శనమంటూ పలువురు యూజర్లు స్పందిస్తున్నారు. ఇది నిజంగా నమ్మశక్యంగా లేదని కొందరు పేర్కొన్నారు. అయితే, భూకంపాల సమయంలో ఏమైనా ప్రమాదం జరిగితే రెస్క్యూ సిబ్బందికి సవాలేనని మరో యూజర్ అభిప్రాయపడ్డాడు.

### గుంటూరు గ్రూప్ నకు చెందిన 34 (ఎ) బెటాలియన్ ఆధ్వర్యంలో....
## ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీలో కంబైన్డ్ యాన్యువల్ ట్రైనింగ్ క్యాంప్-5 ప్రారంభం



కందుకూరు ఆర్సీ ఇంచార్జ్, (శుభోదయం న్యూస్): ఈ క్యాంపులో వివిధ బెటాలియన్ నుండి వచ్చిన 550 మంది విద్యార్థిని,విద్యార్థులు పాల్గొంటున్నారు. నెల్లూరు గుంటూరు ప్రకాశం జిల్లాల యొక్క 23(ఎ) బి.ఎన్,24(ఎ)బి.ఎన్,34(ఎ)బి.ఎన్ బెటాలియన్ మరియు 2(ఎ) మొదలగు బెటాలియన్ల కు



సంబంధించినటువంటి విద్యార్థులు ఈ శిక్షణకు హాజరయ్యారు.ఈ క్యాంపు లో వారికి సంబంధించిన వివిధ అంశాలలో ఫిజికల్,ట్రైనింగ్, ఫైరింగ్, డ్రిల్ %ఓ% లీడర్ షిప్ మొదలగు అంశాల యందు ట్రైనింగు ఈ పది రోజులు జరగనుంది. ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులకు దసరా సెలవులు కావడంతో ఎన్.ఎన్.సి శిక్షణకు వచ్చిన విద్యార్థుల బాలుర,బాలికలకు వసతి గృహాలను ఇచ్చినామని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య తెలిపారు.

## శ్రీశ్రీశ్రీ అంకమ్మ తల్లి అమ్మవారికి వైభవంగా అభిషేకం, పల్లకి సేవ



కందుకూరు ఆర్సీ ఇంచార్జ్, (శుభోదయం న్యూస్): కందుకూరు గ్రామదేవత ఆదిపరాశక్తి శ్రీ శ్రీ అంకమ్మ తల్లి అమ్మవారి ఆలయంలో విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నాల్గవ రోజు ఆదివారం శ్రీ అంకమ్మ తల్లి అమ్మవారికి ఉదయం అమ్మవారికి ఆలయ అర్చకులు వేదమంత్రాలతో వైభవంగా అభిషేకం నిర్వహించారు.అమ్మవారిని కన్నుల పండుగగా అలంకరించి, అమ్మవారి అష్టోత్తరం కుంకుమ పూజ నిర్వహించారు.ఉభయ దాతలు దొంతి నరేంద్ర ధర్మపత్ని శివపార్వతి, జిడ్డు జయకృష్ణ ధర్మపత్ని శ్రీలత, చీదేళ్ళ కృష్ణ ధర్మపత్ని పద్మలీల, నాగినేని కోటేశ్వరరావు ధర్మపత్ని రేవతి, దారం మాల్యాద్రి ధర్మపత్ని గంగమ్మ,అనుమాలశెట్టి శ్రీకాంత్ ధర్మపత్ని సుధారాణి, అమ్మవారి సేవలో పాల్గొన్నారు. సాయంత్రం వైభవంగా పల్లకి సేవ నిర్వహించారు. అమ్మవారి పల్లకి సేవ ముందు మంగళ వాయిద్యాలు శ్రీ సరస్వతి నిలయం నటరాజనాట్యమండలి వారిచే కోలాటం, పడమటి బలిజ పాలెం వారిచే కోలాటం భక్తులను ఆకట్టుకుంది. అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు .ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కృష్ణవేణి, భక్తులు పాల్గొన్నారు.

### ముళ్ళ కంపల మధ్య అంగన్వాడి కేంద్రం!
### మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించాలని తల్లిదండ్రుల విజ్ఞప్తి



కందుకూరు ఆర్సీ ఇంచార్జ్, (శుభోదయం న్యూస్): నెల్లూరు జిల్లా కందుకూరు మున్సిపాలిటీ, మహాదేవపురం మజార, రెవెన్యూ కాలనీ వద్ద ఉన్న అంగన్వాడి కేంద్రం సమస్యలకు నిలయంగా మారినది. అంగన్వాడి కేంద్రం చుట్టూరా పిచ్చి మొక్కలు, ముళ్ళ కంపలు పెరిగి అంగన్వాడి కేంద్రానికి వచ్చే చిన్నారులకు, గర్భవతులకు ఇబ్బందికరంగా మారినవి. మరొక పక్కా మురికి కాలువ లేనందువలన చుట్టుపక్కల ఇళ్ళు నుండి వచ్చే మురికి నీరంతా అంగన్వాడి కేంద్రం ముందు వైపున చేరుతున్నందున దోమలకు నిలయంగా మారింది. బురదలో పందులు స్వయం విహారం చేయుటం సర్వసాధారణమైనది.మరొకపక్క విషపురుగులు,పాములు అంగన్వాడి కేంద్రం వైపుగా వస్తు పిల్లలను భయభ్రాంతులకు గురి చేస్తున్నవి. మున్సిపాలిటీ క్లీన్ చేసేవారు వచ్చి కొంతవరకు మాత్రమే చేసి అంగన్వాడి కేంద్రం వద్ద ఎటువంటి శుభ్రం చేయలేదు వెంటనే మున్సిపల్ అధికారులు త్వరితగతిన స్పందించి అంగన్వాడి కేంద్రం వద్ద శుభ్రం చేసి పిల్లలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చేయవలసినదిగా తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## వాసవి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించిన దర్శి రాము దంపతులు



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్):కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో వెలసి ఉన్న ఆర్యవైశ్య కులదేవత శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో దసరా నవరాత్రులు సందర్భంగా వాసవి మాతకు విశిష్ట పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆర్యవైశ్య ప్రముఖులు కనిగిరి



మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ దర్శి రాము దంపతులు, పోఫూరి ప్రసాద్ దంపతులు, విశ్వనాధుని సత్యనారాయణ దంపతులు, కొండేటి సురేష్ దంపతులు, శ్రీరామ్ లక్ష్మణ దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ చైర్మన్ ఏల్చూరి బాలకొండలరావు మరియు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో దసరా నవరాత్రి వేడుకలు వైభవంగా జరుగుతున్నవి.

## బాధితులకు న్యాయం కోసం ఎంత దూరమైనా వస్తాను అంటున్న జనసేన కనపర్తి మనోజ్ కుమార్
### కనిగిరి సీఐని కలిసిన జనసేన కనపర్తి మనోజ్ కుమార్




కందుకూరు ఆర్సీ ఇంచార్జ్, (శుభోదయం న్యూస్):ప్రకాశం జిల్లాలో కొండపి నియోజకవర్గంలో పొన్నలూరు మండలంలో చెరుకూరు గ్రామానికి చెందిన సన్నీబోయిన మైథిలి అనే అమ్మాయి ముండ్లమూరివారిపాలెం హైస్కూల్లో 10వ తరగతి చదువుతూ, పల్నాడు జిల్లా వినుకొండలో జరుగుతున్న అండర్ 17 స్టేట్ లెవెల్ ఫుడ్ బాల్ మీట్ లో ఎంపిక అయ్యి, సెప్టెంబర్ 29 వ తేదీన రాత్రి 11 గంటల సమయంలో మైథిలి మరియు కృపాకర్ ఇద్దరు కావలి దగ్గర ద్విచక్ర వాహనంపై వస్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొని మైథిలి చనిపోవడం జరిగింది. డిఈఓ, ఎస్ జి ఎఫ్ ఐ, టీమ్ మేనేజర్ అండ్ కోచ్, పీడీ , హెచ్ ఎం, కృపాకర్ ఈ ఆరుగురిని విచారించి మైథిలి చనిపోవడానికి అసలు కారకులు ఎవరో గుర్తించి వారి మీద కేసు నమోదు చేయాలని ఈరోజు కనిగిరి సీఐని కలవడం జరిగింది. కేవలం అధికారుల నిర్లక్ష్యం వలన మైథిలి చనిపోవడం జరిగింది, కుటుంబ సభ్యులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా మైథిలిని మరొక వ్యక్తితో పంపించి, చనిపోయిన తర్వాత ఈరోజు చేతులు దులుపుకొని కుటుంబ సభ్యులకు ఎటువంటి న్యాయం చేయకుండా నిర్లక్ష్యంగా ఉన్నారు.వెంటనే అధికారులు విచారణ జరిపి తప్పు చేసిన వారిని శిక్షించి, మైథిలి కుటుంబ సభ్యులను అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకోవాలి, మైథిలి కుటుంబ సభ్యులకు న్యాయం జరిగేంతవరకు జనసేన పార్టీ నాయకులు బాధితులకు అండగా ఉంటారు, వారికోసం ఎంత దూరమైన వస్తాము, ఇక్కడ న్యాయం జరగకపోతే తొందర్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ దృష్టికి ఈ సమస్యను తీసుకొని వెళ్లడం జరుగుతుంది అని జనసేన పార్టీ కొండపి నియోజకవర్గం సమన్వయకర్త కనపర్తి మనోజ్ కుమార్ తెలియజేశారు.

## శ్రీ అన్నపూర్ణ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ వాసవి మాత




ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో ఆర్యవైశ్యుల కులదేవత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి తల్లీ ఆలయంలో మూడవ తేదీ గురువారం నుంచి దసరా



నవరాత్రులు వైభవంగా ప్రారంభమయ్యాయి. నవరాత్రుల వేడుకల్లో నాలుగో రోజు శ్రీ అన్నపూర్ణ దేవి అలంకరణలో భక్తులకు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి తల్లి దర్శనమిచ్చారు. ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. చవితి ఉభయ దాతలు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక



పూజలు నిర్వహించి తీర్థప్రసాదాల స్వీకరించారు.ఆలయ ప్రధాన అర్చకులు వేద పండితులు రాయప్రోలు తులసినాథ్,సుమంత్ లు అమ్మవారికి ప్రత్యేక అలంకరణ గావించి పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయ చైర్మన్ ఏల్చూరి బాల కొండలరావు ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు సకల సౌకర్యాలు కల్పించారు. ఈ కార్యక్రమంలో దర్శి మస్తాన్ రావు, రాచూరి సురేష్, మెంట నరసింహారావు, జి రామారావు, మంచి కంటి సుబ్బారావు, కారం శెట్టి నారాయణ, ముప్పసాని రాఘవ, ఈనాడు గోపాల్,సరాబు చంద్ర, చవితి ఉభయ దాతలు, ఆర్యవైశ్య ప్రముఖులు, ఆర్యవైశ్య మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## యధేచ్చగా పేదల బియ్యం కోనుగోలు
### యం.డి.యి.వో లు కోనుగోలు కేజీ బియ్యం 11 రూపాయలు



స్టేట్ బ్యూరో, (శుభోదయం న్యూస్) : కోడూరు మండల పరిధిలోని లింగారెడ్డి పాలెం, మందపాకల, వి.కోత్తపాలెం, విశ్వనాధపల్లి, సాలెంపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని గత ప్రభుత్వం నిమించిన యం.డి.యిఓలు బియ్యం సప్లై వాహనాలుపేదల దగ్గర ఈనెల బియ్యం భాగోలేదు అమ్ముకుని మంచి బియ్యం కోనుగోలు చేసుకోండి అంటు లబ్ధిదారులకు నమ్మించి కేజి బియ్యం 11రూపాయలకు కోనుగోలు చేసిస్తున్నట్లు సమాచారం.ఆ బియ్యాన్ని 19రూపాయల దళారులుకు అమ్మకాలు చేసి లబ్ధి పోందుతున్నారు.మందపాకల, పోటుమీద, లింగారెడ్డి పాలెం, కోనుగోలు చేసిన బియ్యం నాగాయలంక చెందిన ఒక్క వ్యాపారికి, విశ్వనాధపల్లి, వి.కొత్త పాలెం, పిట్టలంక, సాలెంపాలెం బియ్యం అవనిగడ్డలో వ్యాపారికి ఈ యం డి .యి. ఓలు తరలించుతున్నట్లు సమాచారంవీరి పై సమగ్రమైన సమాచారాన్ని చేపట్టిచట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## మాదిగలు విద్య ఉద్యోగ సామాజిక



శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్ ): మారిన కాలంతో పాటు మాదిగ లు విద్య ఉద్యోగ సామాజిక సామాజిక ఆర్థిక రాజకీయ రంగాలలో అభివృద్ధి చెందాలని బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ తెలిపారు. ఆదివారం మాక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ మండల కేంద్రం సమీపంలో గల త్రిపుర రిసార్ట్ నందు మాదిగల ఆత్మీయ కలయిక తొమ్మిదవ వార్షికోత్సవం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపీ ఆర్టిఐ కమిషన్ సునీల్ హాజ రయ్యారు. ఈ కార్యక్రమంలో త్రిపుర రిసార్ట్ యజమాని అయిన డాక్టర్ గోపీనాథ్ ని సన్మానించడం ఈ కార్యక్రమంలో మ్యాక్ నిర్వాహకులు కాశి ,త్రివిక్రమ్, టీచర్ నాగరాజు, బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ , చైతన్య వేదిక బృందం గౌరవ అధ్యక్షులు వెంకటేశులు చల్లాపల్లి ఈశ్వర్ ఉపాధ్యక్షుడు రామాంజినప్ప, వర్కింగ్ ప్రెసిడెంట్ పైడేటి రాందాస్, గోవిందప్ప ,మీడియా ఇంచార్జ్ క్రిస్టఫర్, హిందూపూర్ నాగార్జున గొర్రపల్లి నారాయణ, నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివరామకృష్ణ మాట్లాడుతూ మాదిగలు నివసించే ప్రాంతా లలో మారిన కాలంతో పాటు సామాజిక ఆర్థిక రాజకీయ విద్య ఉద్యోగ రంగాలలో మాదిగలు అభివృద్ధి చెందాల్సిన అవసరం ఎంతైనా ఉందని శివరామకృష్ణ తెలిపారు.

# శ్రీ కోన మల్లికార్జున స్వామిని దర్శించుకున్న మంత్రి సవితమ్మ



శ్రీసత్యసాయి జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): శ్రీ కోన మల్లికార్జున స్వామిని ఆదివారం బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ దర్శించుకున్నారు.పెనుకొండ నియోజక వర్గంలోని శ్రీకోన మల్లికార్జున స్వామి



దేవస్థానం నందు రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ టిడిపి శ్రేణులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం శ్రీకోన మల్లికార్జున స్వామి కమిటీ సభ్యులు, భక్తాదులతో సమావేశంమై ఆశ్రమంలోని సమస్యలు మరియు ఆలయ అభివృద్ధి పై మంత్రి సవితమ్మ చర్చించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, భక్తాదులు పాల్గొన్నారు.

# సిద్ధవటం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 8 మద్యం దుకాణాలు...



సిద్ధవటం, అక్టోబర్ 6, (శుభోదయం న్యూస్):సిద్ధవటం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 8 మద్యం దుకాణాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు సిద్ధవటం ప్రొహిబిషన్ ఎక్సైజ్ సీఐ రాజశేఖర్ తెలిపారు. సిద్ధవటం మండలంలో 5 దుకాణాలకు ఒంటిమిట్ట మండలంలో 2 దుకాణాలకు అట్లూరు మండలంలో 1 మద్యం దుకాణంకి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఒక వ్యక్తి ఎన్ని మద్యం షాపులకైనా లేదా ఒక్క షాపు కైనా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈనెల 9 వ తారీఖున సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులను స్వీకరిస్తారు. 11వ తేదీన కడప జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ కార్యాలయం నందు లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక ఉంటుందని సిఐ రాజశేఖర్ తెలియజేశారు.

# అమ్మవారి సేవలో జుడిషియల్ మెజిస్ట్రేట్ డాక్టర్ పసుపులేటి శంకర్



సిద్ధవటం, అక్టోబర్6, (శుభోదయం న్యూస్): సిద్ధవటం మండలం మాచుపల్లి రేణుక ఎల్లమాంబ దేవాలయంలో ఆదివారం సాయంత్రం దాదాపు 500 మంది మహిళలు గ్రామస్తులచే సామూహిక ప్రార్థన జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ డాక్టర్ పసుపులేటి శంకర్ హాజరయ్యారు ఆలయ సంప్రదాయాలతో ఆయనకు భాజా బజంత్రీల మధ్య స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాలకు పెద్దపీట వేయాలని అన్నారు దేవీ నవరాత్రుల సమయంలో అమ్మవారి దర్శనం చేసుకుంటే ప్రతి ఒక్కరికి అమ్మవారి అనుగ్రహం ఉంటుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రైతు సోదరు గ్రామ సర్పంచ్ ప్రతినిధి విజయభాస్కర్ రెడ్డి అమ్మవారి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వరద బాధితుల సహాయార్థం వచ్చిన బియ్యం...

## విజయవాడకు పంపించిన మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి



శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): విజయవాడ వరద బాధితుల సహాయార్థం పుట్టపర్తి నియోజకవర్గం ప్రజల నుంచి సేకరించిన బియ్యాన్ని ఆదివారం మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో విజయవాడకు పంపించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి కార్యదర్శి సామకోటి



ఆదినారాయణ, నియోజకవర్గంలోని అన్ని మండలాల టిడిపి కన్వీనర్లు, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చిన విజయ దుర్గా దేవి



సిద్ధవటం, అక్టోబర్ 6, (శుభోదయం న్యూస్): శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సిద్ధవటం మండలం ఉప్పరపల్లి గ్రామ సాయి నగర్ లో నాలుగో రోజున విజయదుర్గాదేవి భక్తులకు లలితా త్రిపుర సుందరి దేవిగా దర్శనమిచ్చారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు అమ్మవారికి27 కలిశాలతో విశేష అభిషేకం నిర్వహించారు. ఆదివారం సాయంత్రం అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు పసుపు కుంకుమ సమర్పించారు విగ్రహ దాత పుత్త రామచంద్రయ్య కుమారులు పుత్త బాబు,పుత్త నాగభూషణం వారి కుటుంబ సభ్యులు అమ్మవారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు ఈ సందర్భంగా పుత్త బాబు మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా దసరా వేడుకలు ఘనంగా శరన్న వ రాత్రి ఉత్సవాలు జరుగుతున్నాయని ప్రతి కుటుంబంలో అమ్మవారి అనుగ్రహం ఉండి వ్యాపార ఉద్యోగ పంట పొలాల్లో అభివృద్ధి చెందాలని అమ్మవారిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఆయన అన్నారు దసరా పండుగ పర్వదినాన అమ్మవారి విగ్రహాన్ని ప్రత్యేక కోలాటాలు, భాజా భజంత్రీల మధ్య గ్రామోత్సవం జరిపి నిమజ్జన కార్యక్రమాలు జరుగుతాయి అని అన్నారు.

# మాదిగల ఆత్మీయ కలయిక 9 వ వార్షి కోత్సవం, మాక్ ఫౌండేషన్ 3వ వార్షి కోత్సవం



శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్ ): మాదిగల ఆత్మీయ కలయిక తొమ్మిదవ వార్షికోత్సవం, మాక్ ఫౌండేషన్ మూడవ వార్షికోత్సవం ఆదివారం పెనుకొండ లోని త్రిపుర రిసార్ట్స్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ఆత్మీయ కలయిక సంఘ సభ్యులు ఫౌండేషన్ కమిటీ సభ్యులు త్రిపుర రిసార్ట్ యజమాని డా.గోపినాథ్ ని మాక్ ఫౌండేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిధి గా ఏపీ స్టేట్ ఆర్.టి.ఐ కమిషనర్ సునీల్ కుమార్ చావలి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరం లో రక్తదాత లకు కమిషనర్ చేతుల మీదుగా సర్టిఫికెట్స్ ఈ సందర్భంగా ఆయనను గోపినాథ్ సన్మానించడం జరిగింది. ఈసందర్భం మాక్ ఫౌండేషన్ కు 25000 రూపాయల చెక్కు ని ఫౌండేషన్ అధ్యక్షులు అజిత్ కటికల కి, సెక్రటరీ కమ్ కార్యక్రమ నిర్వాహకులు త్రివిక్రమ్



కి అందజేశారు. ఈ కార్య క్రమంలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ మాదిగల పురోభివృద్ధి నాడు నేడు గురించి మాట్లాడారు. గ్రామాలలో పనిచేస్తున్న మాదిగ కుల ఉద్యోగు లు వీఆర్వో వీఆర్ఏ లో నుండి ప్రతి ఉద్యోగి మాదిగల సమస్యలు గుర్తించి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. మాదిగలు ఉన్నత స్థాయికి ఎదగడానికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎంఆర్పి ఎం పి ఎల్ సొసైటీ ప్రెసిడెంట్ స్థానిక ఎం ఈ ఎఫ్ సభ్యులు ఉలవల నాగరాజు, పోతులయ్య, ఆశావాది సుధామ కీర్తి, బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు శివరామకృష్ణ ,గ్లోబల్ ఇన్ఫార్మ్ సతీష్ కుమార్ ,మారెప్ప తదితరులు 23 జిల్లాల ప్రతినిధులు, మహిళలు,సభ్యులు పాల్గొన్నారు.

# సిబిఐటీ ఇంజనీరింగ్ కళాశాల యొక్క ఐఈటీఈ విద్యార్థి ఫోరమ్ ఎన్ ఆర్ ఎస్ సి, హైదరాబాద్ వద్ద జాతీయ స్పేస్ వీక్




హైదరాబాద్, (శుభోదయం న్యూస్):జాతీయ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఎన్ ఆర్ ఎస్ సి) అక్టోబర్ 4, 2024 న ప్రపంచ స్పేస్ వీక్ 2024 ప్రారంభోత్సవాన్ని జరుపుకుంది. ఈ కార్యక్రమం అక్టోబర్ 4 నుండి అక్టోబర్ 10 వరకు జరుపుకున్నారు. ఈ వార్షిక కార్యక్రమం విద్యార్థులు, విద్యాధికారులు, మరియు అంతరిక్ష ప్రియులను అంతరిక్ష సాంకేతికత యొక్క ప్రాధాన్యతను, మరియు సమగ్ర శాశ్వత సాధనాలకు దాని పాత్రను అవగాహన చేసేందుకు ఒక వేదికగా పనిచేసింది. ఈ కార్యక్రమంలో శ్రీ ఎమ్. ఏ. ఫైజీ, టి ఇ ఓ జి గ్రూప్ డైరెక్టర్, ఎన్ ఆర్ ఎస్ సి, హాజరైన వారిని స్వాగతించారు. శ్రీ పి. శ్రీనివాసులు, ఎన్ ఆర్ ఎస్ సి అసోసియేట్ డైరెక్టర్, "అంతరిక్ష మరియు వాతావరణ మార్పు" అనే అంశంపై కీలక ప్రసంగం చేశారు. డాక్టర్ ఆర్. శ్రీనివాస్, శాస్త్రవేత్త-ఎస్ ఎఫ్ , ప్రపంచ స్పేస్ వీక్ ఉత్సవాలను సమన్వయపరిచేందుకు ముఖ్య పాత్ర పోషించారు. ఈ కార్యక్రమం ఎన్ ఆర్ ఎస్ సి,అవుట్ రీచ్ సౌకర్యం వద్ద సిబిఐటీ ఇంజనీరింగ్ కళాశాల యొక్క ఐఈటీఈ విద్యార్థులతో కలిసి నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో విద్యార్థుల పోటీలు (క్విజ్‌లు, నినాద రచన, వ్యాస రచన), బహుమతుల పంపిణీ, ప్రదర్శనలు , గగనయాన్ క్రూ మోడల్, మంగళయాన్, చంద్రయాన్ యొక్క స్కేల్ మోడళ్లు, వర్చువల్ గ్రౌండ్ స్టేషన్, శాటిలైట్ ట్రాకింగ్ యొక్క లైవ్ స్ట్రీమింగ్, డెమోశాట్) మరియు "అంతరిక్ష మరియు వాతావరణ మార్పు" అనే అంశంపై గౌరవ లెక్చర్లు వంటి వివిధ ఆకర్షణీయ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. విద్యార్థులు ఎన్ ఆర్ ఎస్ సి, కార్యకలాపాలు మరియు రిమోట్ సెన్సింగ్ ప్రధాన పాత్రను వివిధ రంగాల్లో అవగాహన పొందారు. ఆధునిక రిమోట్ సెన్సింగ్ పరికరాలు మరియు సౌకర్యాలను చూడడమే కాకుండా, విద్యార్థులు సంక్లిష్ట ప్రదర్శనలు మరియు సమావేశ ప్రదర్శనల్లో పాల్గొన్నారు. ఈ పారిశ్రామిక విద్యా పర్యటన విద్యార్థులకు విలువైన అభ్యాస అనుభవం అందించింది, ఇది ప్రపంచ స్పేస్ వీక్ సమయంలో చర్చలు మరియు కార్యక్రమాలకు సరిపోలే శిక్షణ ఇచ్చింది. ఎన్ ఆర్ ఎస్ సి ని సందర్శించడం ద్వారా విద్యార్థులు అంతరిక్ష సాంకేతికత యొక్క ప్రాముఖ్యత మరియు దాని అనువర్తనాలను మరింత గాఢంగా అభిప్రాయం చేసుకోవడానికి అవకాశం పొందారు. అక్టోబర్ 4న, సిబిఐటీ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఎన్ ఆర్ ఎస్ సి, (జీడిమెట్ల)కి ఒక విద్యా పర్యటనలో పాల్గొన్నారు, ఇది ఐఈటీఈ-ఐ ఎస్ ఎఫ్ సిబిఐటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడింది. ఈ పర్యటన రిమోట్ సెన్సింగ్ సాంకేతికతపై విద్యార్థులకు అవగాహన కల్పించడంలో సహాయపడింది. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సిబిఐటీ ఈసిఈ విభాగపు ఫ్యాకల్టీ కోఆర్డినేటర్లు డాక్టర్ బి. నీరజ, డాక్టర్ టి. శ్రీధర్, మరియు డాక్టర్ డి. నాగదేవి, డాక్టర్ ఎం. వి. సిరీష, డాక్టర్ కె. సుమన్, డాక్టర్ ఎం. రమణా రెడ్డి చేసిన కృషి చాలా ముఖ్యమైనది. ఈ పర్యటన విజయవంతం కావడానికి మాకు అప్రతిహత సహకారాన్ని అందించిన మా గౌరవనీయ ప్రిన్సిపల్ డాక్టర్ సి.వి. నరసింహులుకి మరియు ఈసిఈ విభాగపు హెడ్ డాక్టర్ కె. వసంత్ కి మనఃపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాము.

# దళితులపై దాడి చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలి

## వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటయ్య



దోమ, (శుభోదయం న్యూస్) :రాకొండ దళితులపై అతి దారుణంగా దాడికి పాల్పడిన అగ్రకుల పెత్తందారులపై ఎస్సి,ఎస్టీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చెయ్యాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటయ్య,అన్నారు. పరిగి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించి తదనంతరం ఆయన మాట్లాడుతూ.. గత 40 సంవత్సరాల క్రితం అప్పటి ప్రభుత్వం రాకొండా గ్రామంలోని 10 కుటుంబాలకు సీలింగ్ భూమి ఇవ్వడం జరిగింది. అప్పటి నుండి దళిత కుటుంబానికి చెందిన బాధితుడు మనోజ్, తండ్రి సాగు చేసుకుంటూ ఖాస్తులో ఉంటున్నారు. ఇట్టి భూమి విషయంపై అదే గ్రామానికి చెందిన కొందరు అగ్రకులస్తులు ఆ భూమి మాది అని దళిత కుటుంబాన్ని బెదిరిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తూ అట్టి భూమి ఆక్రమించుకునే ప్రయత్నంలో గత కొన్ని రోజుల క్రితం బాధితులపై పొలం దగ్గరే దాడి చేశారు. ఈ ఘటనపై దళితుడు మనోజ్ దోమ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాగ పోలీసులు ఇరువురు కుటుంబాలను బైండోవర్ చేసి సర్వే నిర్వహించి సమస్య పరిష్కారం అయ్యేంతవరకు అట్టి భూమిలో ఎవ్వరు సాగు చేయకూడదని పోలీసులు చెప్పడంతో ఎవరెంతకు వారు ఉన్నారు. సర్వే నిర్వహించాలని బాధితులు రెవిన్యూ అధికారులను కోరగా శనివారం నాడు రెవెన్యూ అధికారులు పొలం దగ్గరికి వెళ్లి అంటే భూమిని పరిశీలించి మేము కొన్ని రోజుల తర్వాత వచ్చి సర్వే చేస్తామని ఎవరు కూడా వెళ్లకూడదని చెప్పి సర్వే చేయకుండానే తిరిగి వెళ్లారు. ప్రభుత్వ ఆదేశాలను లెక్కచేయకుండా నిందితులు అగ్రకులస్తులు ఆదివారం ఉదయం పొలంలో దౌర్జన్యంగా విత్తనాలు వేస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న దళిత కులానికి బండి మనోజ్,అతని భార్య,బండి నర్సిములు,అతని భార్య,నలుగురు పొలం దగ్గరికి వెళ్లి మా పొలంలో మీరెందుకు విత్తనాలు వేస్తున్నారని అడుగగా రెచ్చి పోయిన అగ్రకులస్థులు కులం పేరుతో దూషిస్తూ మహిళలు అని చూడకుండా విచక్షణ రహితంగా దాడి చేయడంతో తీవ్ర గాయాలపాలై పడిపోవడంతో గమనించిన కొందరు చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు వెంటనే పూర్తి స్థాయి విచారణ జరిపి దాడికి పాల్పడిన వారిపై ఎస్సీ,ఎస్టీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని వారు అన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి పి. సుగుణాకర్ రావు



గోదావరిఖని టౌన్, అక్టోబర్06, (శుభోదయం న్యూస్) : పట్టభద్రుల ఎమ్మెల్సీ కరీంనగర్ మెదక్ నిజామాబాద్ అదిలాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా ఈరోజు పి. సుగుణాకర్ రావు బిజెపి కంటెస్టెడ్ అభ్యర్థి రామగుండం నియోజకవర్గం ఇన్చార్జి కందుల సంధ్యారాణిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. పిడుగు కృష్ణ ముదిరాజ్ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు బిజెపి నాయకులు మంథని కిరణ్, అందే రాజ్ కుమార్, మామిడి వీరేశం, బుంగ మహేష్, కందుల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఐ క్యాంపు సక్సెస్



గోదావరిఖని టౌన్: అక్టోబర్06, (శుభోదయం న్యూస్): ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మరియు మధ్యప్రదేశ్ కలెక్టర్ ఆదేశాల మేరకు గోదావరిఖని 32 వ డివిజన్ కార్పొరేటర్ అయిత శివకుమార్ ఆధ్వర్యంలో ఈరోజు కంటి పరీక్షల క్యాంపులు నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథులుగా పరికిపండ్ల రాము విజయనంద్ మరియు ఆర్ జీవన్ జీఎం లలిత్ కుమార్ హాజరైనారు. సుమారుగా 400 ల మంది పేషంట్లను పరిశీలించినారు పరికిపండ్ల రాము మాట్లాడుతూ కంటి ఆపరేషన్ అవసరం ఉన్నవారికి ఈనెల మూడవ వారంలో హైదరాబాద్ లోని శంకర్ విజన్ హాస్పిటల్ లో ఆపరేషన్స్ చేయించడం జరుగుతుందని వారు అన్నారు కార్పొరేటర్ మాట్లాడుతూ దాదాపుగా 15 రోజుల నుండి ఈ కార్యక్రమాన్ని ఆలయ ఫౌండేషన్ నిర్వహించాలని సంకల్పంతో ప్రతి ఒక్కరు కష్టపడి సోషల్ మీడియాలో పత్రిక రూపంలో మీడియా పరంగా ప్రచారం చేయడం వల్ల ఇంత సక్సెస్ఫుల్ చేసుకోగలిగామని అన్నారు. ఈ ఒక కార్యక్రమానికి సహకరించిన ఆలయ ఫౌండేషన్ సభ్యులకు మరియు ఇతర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమంలో పాల్గొన్న ఫౌండేషన్ సభ్యులు పల్లె క్రాంతి రవి వర్మ ,నాగరాజు, పడాల రాజ్ కుమార్ ,బద్రి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# 4 సిక్సులు.. 2 ఫోర్లు.. 222 స్ట్రైక్‌రేట్‌తో
# రషీద్ ఖాన్ జిగిరి దోస్త్ బీభత్సం..



ఆఫ్ఘనిస్థాన్ వెటరన్ స్పిన్నర్, టీ20 కెప్టెన్ రషీద్ ఖాన్ పెళ్లి చేసుకున్నాడు. అతని వివాహం అక్టోబరు 3న కాబూల్‌లో జరిగింది. ఈ వేడుకలో ఆఫ్ఘన్ క్రికెట్ టీం సహచరులు చాలా మంది హాజరయ్యారు. అయితే వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న కరీబియన్ ప్రీమియర్ లీగ్‌లో ఒక ఆటగాడు మాత్రం విధ్వంసం సృష్టించిన ఆఫ్ఘన్ ఆటగాడు పెళ్లిలో కనిపించలేదు. ఆఫ్ఘన్ జట్టు ఓపెనర్ రహ్మానుల్లా గుర్బాజ్ నాకౌట్ మ్యాచ్‌లో భారీ విధ్వంసం సృష్టించాడు. అక్కడ అతని 18 బంతుల ఇన్నింగ్స్ జట్టు గెలవడంలో ముఖ్యమైన పాత్ర పోషించింది. అతని ఇన్నింగ్స్‌తో పాటు, మొయిన్ అలీ ఆల్ రౌండ్ ప్రదర్శన ఆధారంగా, గయానా అమెజాన్ వారియర్స్ వరుసగా రెండవ సారి ౖూా% ఫైనల్స్‌కు చేరుకుంది.

మెరిసిన మొయిన్..

ప్రావిడెన్స్‌లో జరిగిన క్వాలిఫయర్-2 మ్యాచ్‌లో బార్బడోస్ రాయల్స్‌తో గయానా తలపడుతోంది. వెస్టిండీస్ టీ20 కెప్టెన్ రోవ్‌మన్ పావెల్ సారథ్యంలోని బార్బడోస్ జట్టు ఈ మ్యాచ్‌లో బ్యాట్‌తో ప్రత్యేకంగా ఏం చేయలేకపోయింది. మొదట బ్యాటింగ్ చేసిన జట్టు 20 ఓవర్లలో 148 పరుగులు మాత్రమే చేయగలిగింది. నాకౌట్ మ్యాచ్‌ను పరిగణనలోకి తీసుకుంటే ఇది భారీ స్కోరు కాదు. దీనికి కారణం గయానా స్పిన్నర్లు. ఆర్థికంగా బౌలింగ్‌తో పాటు వికెట్లు కూడా తీశారు. ఇందులో ఇంగ్లాండ్ మాజీ ఆల్ రౌండర్ మొయిన్ అలీ ముందంజలో ఉన్నాడు. ఇటీవలే అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన మొయిన్‌కు %జూా% సీజన్ మంచిదని నిరూపితమైంది. అతని ఆఫ్-బ్రేక్ బౌలింగ్‌కు సమాధానం లేని ఈ మ్యాచ్‌లో చెలరేగిపోయాడు. మొయిన్ కెప్టెన్ పావెల్ సహా 2 టాప్ ఆర్డర్ వికెట్లు పడగొట్టాడు. కేవలం 24 పరుగులే ఇచ్చాడు. రాయల్స్ జట్టు 148 పరుగులకు చేరుకోగలిగితే దానికి కారణం డేవిడ్ మిల్లర్. గత మ్యాచ్‌లో విధ్వంసకర హాఫ్ సెంచరీ సాధించిన మిల్లర్ ఈసారి కూడా మంచి ఇన్నింగ్స్ ఆడి 26 బంతుల్లో 36 పరుగులు చేశాడు. 19వ ఓవర్‌లో అతను అవుటైన వెంటనే, మిగిలిన బ్యాట్స్‌మెన్స్ మరో 9 పరుగులు మాత్రమే జోడించగలిగారు.

గుర్బాజ్ బీభత్సం..

ఆ తర్వాత, గయానా వంతు వచ్చింది. గుర్బాజ్ వచ్చిన వెంటనే బౌండరీలతో విరుచుకపడ్డాడు. పవర్‌ప్లేలో 5వ ఓవర్ చివరి బంతికి గుర్బాజ్ ఔటయ్యాడు. గుర్బాజ్ కేవలం 18 బంతుల్లో 4 అద్భుతమైన సిక్సర్లతో పాటు 2 ఫోర్లు కూడా కొట్టాడు. విశేషమేమిటంటే, అతను ఔటైనప్పుడు జట్టు వద్ద 54 పరుగులు మాత్రమే ఉన్నాయి. అందులో 40 గుర్బాజ్ నుంచి వచ్చాయి. గుర్బాజ్ వేగవంతమైన ప్రారంభాన్ని అందించాడు. దానిని మోయిన్, షే హోప్ ముందుకు తీసుకెళ్లారు. మొయిన్ జాగ్రత్తగా ఆడాడు. కానీ, హోప్ గుర్బాజ్ లాగా ఆవేశంగా బ్యాటింగ్ చేశాడు. విజయానికి ముందు హోప్ కేవలం 2 పరుగులకే అవుటయ్యాడు. అతను 33 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్సర్ల సాయంతో 56 పరుగులు చేయగా, మొయిన్ 44 పరుగులు చేసి జట్టును ఫైనల్‌కు తీసుకెళ్లి అజేయంగా నిలిచాడు.

## 128 ఫోర్లు, 73 సిక్సర్లు..
## గ్వాలియర్‌లో గర్జించనున్న టీ20 సునామీ..
## బరిలోకి దిగితే, బరాబర్ దంచుడే



: గ్వాలియర్‌లో బంగ్లాదేశ్‌తో జరగనున్న తొలి టీ20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌లో యశస్వి జైస్వాల్ కంటే ప్రమాదకరమైన బ్యాట్స్‌మెన్ ఓపెనర్‌గా బరిలోకి దిగనున్నాడు. భారత్‌కు చెందిన ఈ ప్రమాదకరమైన బ్యాట్స్‌మెన్ తన బ్యాట్‌తో ప్రత్యర్థి జట్టు బౌలర్లపై బీభత్సం చేస్తుంటాడు. భారత్ వర్సెస్ బంగ్లాదేశ్ మధ్య 3-మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో మొదటి మ్యాచ్ రేపు అంటే అక్టోబర్ 6 న గ్వాలియర్‌లో రాత్రి 7:00 గంటలకు జరగనుంది. బంగ్లాదేశ్‌తో జరిగే మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు ఎందరో గొప్ప ఆటగాళ్లకు అవకాశం లభించింది. ఇటువంటి పరిస్థితిలో, ప్రాబబుల్ ప్లేయింగ్ 11ను ఎంపిక చేయడం అంత సులభం కాదు.

ఓపెనర్‌గా యశస్వి జైస్వాల్ కంటే ప్రమాదకరమైన బ్యాట్స్‌మెన్..

బంగ్లాదేశ్‌తో జరుగుతున్న తొలి టీ20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌లో విధ్వంసం సృష్టించాలని తుఫాన్ బ్యాట్స్‌మెన్ అభిషేక్ శర్మ తహతహలాడుతున్నాడు. బంగ్లాదేశ్‌తో జరుగుతున్న తొలి టీ20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌లో వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ సంజూ శాంసన్‌తో కలిసి అభిషేక్ శర్మ ఓపెనింగ్ చేయగలడు. క్షణాల్లో మ్యాచ్‌ని మార్చడంలో అభిషేక్ శర్మ నిపుణుడు. అభిషేక్ శర్మ కూడా ఎంత ప్రమాదకరమైన బ్యాట్స్‌మెన్ అని నిరూపించాడు. అభిషేక్ శర్మకు చాలా వేగంగా పరుగులు చేయగల సత్తా ఉంది. అభిషేక్ శర్మ బ్యాట్‌తో భారీ సిక్సర్లు చాలా ఈజీగా బాదేస్తుంటాడు. అభిషేక్ శర్మ క్రీజులోకి రాగానే పెద్దపెద్ద బౌలర్లను కూడా నాశనం చేయడం మొదలుపెట్టాడు. అభిషేక్ శర్మ ఎడమచేతి వాటం బ్యాట్స్‌మెన్ కాగా, సంజు శాంసన్ కుడిచేతి వాటం బ్యాటింగ్ చేస్తున్నాడు. టీమిండియా ఈ లెఫ్ట్ హ్యాండ్ అండ్ రైట్ హ్యాండ్ కాంబినేషన్ ఓపెనింగ్‌లో సూపర్‌హిట్ అవుతుంది. అభిషేక్ శర్మ భారత్ తరపున ఇప్పటి వరకు 5 టీ20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌లు ఆడాడు.

బౌలర్లపై దయ చూపని అభిషేక్..

పవర్ ప్లేలో అభిషేక్ శర్మకు బౌలింగ్ చేయాలని ప్రపంచంలోని ఏ బౌలర్ కూడా ఇష్టపడడు. అభిషేక్ శర్మ కిల్లర్ బ్యాటింగ్ ముందు బౌలర్లు అసహాయంగా కనిపిస్తుంటారు. అభిషేక్ శర్మ ప్రత్యర్థి జట్టు బౌలర్లపై ప్రతాపం చూపిస్తుంటాడు. క్రీజులోకి వచ్చిన అభిషేక్ శర్మ తన తుఫాన్ బ్యాటింగ్‌తో ప్రత్యర్థి జట్టు బౌలింగ్‌ను ధ్వంసం చేశాడు. బంగ్లాదేశ్‌తో జరిగే టీ20 సిరీస్‌లో అభిషేక్ శర్మ సెంచరీ సాధించగలడు. వేగంగా పరుగులు సాధించడంతోపాటు ఫోర్లు, సిక్సర్ల మోత మోగించే అద్భుత సామర్థ్యం అభిషేక్ శర్మకు ఉంది.

టీ20 క్రికెట్‌లో అత్యంత ప్రమాదకరమైన బ్యాట్స్‌మెన్..

అభిషేక్ శర్మ 5 టీ20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌లలో 31.0 సగటు, 174.65 స్ట్రైక్ రేట్‌తో 9 ఫోర్లు, 9 సిక్స్‌లతో సహా 124 పరుగులు చేశాడు. అంతర్జాతీయ టీ20లో అభిషేక్ శర్మ 1 సెంచరీ సాధించాడు. ఇది కాకుండా, అభిషేక్ శర్మ 63 ఐపిఎల్ మ్యాచ్‌లలో 155.13 స్ట్రైక్ రేట్‌తో 1376 పరుగులు చేశాడు. ఇందులో 128 ఫోర్లు, 73 సిక్సర్లు ఉన్నాయి. ఐపీఎల్‌లో అభిషేక్ శర్మ 7 హాఫ్ సెంచరీలు సాధించాడు. ఐపీఎల్‌లో అభిషేక్ శర్మ అత్యుత్తమ స్కోరు 75 పరుగులుగా నిలిచింది.

# భారత్‌కు భంగపాటు..
# న్యూజిలాండ్ చేతిలో ఘోర పరాభవం

**తొలి మ్యాచ్‌లో భారత్ ఘోర ఓటమి**

**కివీస్ సునాయస విజయం**

**బ్యాటింగ్ వైఫల్యంతో**

**టీమ్‌ఇండియా కుదేలు**

**మహిళల టీ20 ప్రపంచకప్**

**మహిళల టీ20 ప్రపంచకప్ వేటను భారత్ ఓటమితో ప్రారంభించింది.**

దుబాయ్: భారీ ఆశలతో మహిళల టీ20 ప్రపంచకప్ టోర్నీకి వెళ్లిన భారత క్రికెట్ జట్టుకు తొలి మ్యాచ్‌లోనే ఘోర పరాభవం ఎదురైంది. మొదటి మ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్ కౌర్ సేనకు న్యూజిలాండ్ షాకిచ్చింది. దుబాయ్ లోని ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్‌లో కివీస్ అమ్మాయిలు.. భారత్‌ను 58 పరుగుల తేడాతో ఓడించి టోర్నీలో ఘనంగా బోణీ కొట్టారు. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్.. నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 160 పరుగులు చేసింది. కెప్టెన్ సోఫీ డివైన్ (36 బంతుల్లో 57 నాటౌట్, 7 ఫోర్లు) ధనాధన్ ఆటతో విరుచుకుపడగా ఓపెనర్ ప్లిమ్మర్ (23 బంతుల్లో 34, 3 ఫోర్లు, 1 సిక్స్) వేగంగా ఆడింది. భారత బౌలర్లలో రేణుకా సింగ్ (2/27) రాణించింది. లక్ష్య ఛేదనలో భారత్ 19 ఓవర్లలో 102 పరుగులకే కుప్పకూలింది. భారత్ తరపున ఒక్క బ్యాటర్ కూడా 20 పరుగుల మార్కును అందుకోలేకపోయారు. హర్మన్‌ప్రీత్ కౌర్ (15) టాప్ స్కోరర్. కివీస్ పేసర్ రోస్‌మెరీ మెయిర్ (4/19), లీ తహుహు (3/15), ఈడెన్ కార్సన్ (2/34) ఆ జట్టు విజయంలో కీలకపాత్ర పోషించారు. డివైన్‌కే 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు లభించింది.

రాణించిన డివైన్, ప్లిమ్మర్..

మొదట బ్యాటింగ్ చేసిన కివీస్ ఆది నుంచే దూకుడుగా ఆడింది. ఓపెనర్లు సూజి బేట్స్ (27), ప్లిమ్మర్ తొలి వికెట్‌కు 7.4 ఓవర్లలోనే 67 పరుగులు జతచేశారు. వీరి దూకుడుతో 6.4 ఓవర్లలోనే ఆ జట్టు అర్ధ సెంచరీ భాగస్వామ్యాన్ని పూర్తిచేసింది. తెలుగమ్మాయి అరుంధతి రెడ్డి ఇన్నింగ్స్ 8వ ఓవర్‌లో నాలుగో బంతికి బేట్స్‌ను ఔట్ చేసి ఈ జోడీని విడదీసింది. మరుసటి ఓవర్లోనే ప్లిమ్మర్.. ఆశా శోభన బౌలింగ్‌లో స్మృతి మంధానకు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగింది. ఆ తర్వాత కివీస్ ఇన్నింగ్స్ కాస్త నెమ్మదించింది. డివైన్ సింగిల్స్‌కే పరిమితమైంది. అమెలియా కెర్ (13)ను రేణుకా వెనక్కి పంపింది. కానీ దీప్తి శర్మ 18వ ఓవర్లో బ్రూక్ హాలిడే (16) రెండు ఫోర్లు కొట్టగా డివైన్ కూడా ఓ బౌండరీ బాది స్కోరు వేగాన్ని పెంచింది. ఆఖరి ఓవర్లో మూడో బంతిని బౌండరీకి తరలించిన డివైన్.. హాఫ్ సెంచరీని పూర్తిచేసుకుంది.

**టైటిల్**

**ఫేవరెట్లలో ఒకటిగా బరిలోకి దిగిన టీమ్‌ఇండియాకు బ్యాటింగ్ వైఫల్యంతో న్యూజిలాండ్ చేతిలో పరాభవం తప్పలేదు. కివీస్ నిర్దేశించిన 161 పరుగుల మోస్తరు లక్ష్య ఛేదనలో భారత టాపార్డర్ దారుణంగా విఫలమవడంతో ఓటమి అనివార్యమైంది. స్మృతి మంధాన, షఫాలీ వర్మ, హర్మన్‌ప్రీత్ కౌర్, జెమీమా రోడ్రిగ్స్, రిచా ఘోష్ తీవ్రంగా నిరాశపరిచారు. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకున్న కివీస్.. టోర్నీని ఘనంగా మొదలుపెట్టింది.**



భారత్ టపటప..

మోస్తరు లక్ష్య ఛేదనలో భారత్ రెండో ఓవర్ నుంచే క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోయింది. స్టార్ బ్యాటర్ షఫాలీ వర్మ (2) రెండో ఓవర్ తొలి బంతికే ఈడెన్ కార్సన్‌కు రిటర్న్ క్యాచ్ ఇవ్వడంతో భారత వికెట్ల పతనం మొదలైంది. ఇన్నింగ్స్ తొలి బంతినే బౌండరీకి తరలించిన స్మృతి మంధాన (12) కూడా కార్సన్ 5వ ఓవర్లో గ్రీన్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరింది. మెయిర్ 6వ ఓవర్లో హర్మన్‌ప్రీత్ వికెట్ల ముందు దొరికిపోయింది. టీమ్‌ఇండియా అభిమానులు భారీ ఆశలు పెట్టుకున్న జెమీమా రోడ్రిగ్స్ (13), రిచా ఘోష్ (12) తీవ్రంగా నిరాశపరిచారు. సీనియర్ ఆల్‌రౌండర్ దీప్తి శర్మ (13), బౌలింగ్ ఆల్‌రౌండర్ పూజా వస్త్రకార్ (8) సైతం విఫలమయ్యారు. ఈ టోర్నీలో భారత్.. ఆదివారం దాయాది పాకిస్థాన్‌తో ఆడాల్సి ఉంది.

సంక్షిప్త స్కోర్లు

న్యూజిలాండ్: 20 ఓవర్లలో 160/4 (డివైన్ 57 నాటౌట్, ప్లిమ్మర్ 34, రేణుకా 2/27, ఆశా 1/22)

భారత్ : 19 ఓవర్లలో 102 ఆలౌట్ (హర్మన్‌ప్రీత్ 15, జెమీమా 13, మెయిర్ 4/19, తహుహు 3/15)



# చరిత్ర సృష్టించిన హర్మన్‌ప్రీత్ కౌర్..
# సంచలన రికార్డ్స్ బ్రేక్!

: 2024 ఉమెన్స్ టీ20 వరల్డ్ కప్ ఉత్కంఠగా సాగుతోంది. దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో అక్టోబర్ 4న శుక్రవారం న్యూజిలాండ్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో భారత్ అనూహ్యంగా ఓడిపోయింది. మొట్టమొదటి సీనియర్ ఉమెన్స్ ఐసీసీ టైటిల్ గెలవాలనే కసితో ఉన్న కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్(34)కి ఊహించిన ఫలితం దక్కలేదు. అయితే ఈ మ్యాచ్‌లో భారత కెప్టెన్ కొన్ని అరుదైన రికార్డులు సొంతం చేసుకుంది. ఆమె ఖాతాలో చేరిన రికార్డులు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. న్యూజిలాండ్ కెప్టెన్ సోఫీ డివైన్ టాస్ గెలవడంతో ముందుగా బ్యాటింగ్ చేయాలని నిర్ణయించుకుంది. దూకుడుగా ఆడి న్యూజిలాండ్ భారీ స్కోరు చేసింది. అనంతరం భారత్ టార్గెట్‌ని అందుకోలేకపోయింది. 58 పరుగుల తేడాతో ఓడిపోయింది. టోర్నీలో గ్రూప్ ఏలో ఉన్న భారత్ రానున్న మ్యాచుల్లో పాకిస్థాన్ (అక్టోబర్ 6), శ్రీలంక (అక్టోబర్ 9), ఆస్ట్రేలియా (అక్టోబర్ 13)తో తలపడనుంది.



చరిత్ర సృష్టించిన హర్మన్‌ప్రీత్ కౌర్

%మహిళల టీ20 ప్రపంచకప్‌లో నాలుగు ఎడిషన్లలో భారత్‌కి నాయకత్వం వహించిన తొలి భారత కెప్టెన్‌గా హర్మన్‌ప్రీత్ కౌర్ నిలిచింది. గతంలో మిథాలీ రాజ్ మూడు టోర్నమెంట్లలో భారత్‌కు కెప్టెన్‌గా ఉంది. మొదటి రెండు ఎడిషన్‌లలో ఝులన్ గోస్వామి జట్టును నడిపించింది.

మహిళల టీ20 ప్రపంచకప్‌లో భారత్‌కు నాయకత్వం వహించిన కెప్టెన్లు

హర్మన్‌ప్రీత్ కౌర్: 4 ప్రపంచ కప్‌లు (2018, 2020, 2023, 2024)

మిథాలీ రాజ్: 3 ప్రపంచ కప్‌లు (2012, 2014, 2016)

ఝులన్ గోస్వామి: 2 ప్రపంచ కప్‌లు (2009, 2010)

టీ20 వరల్డ్ కప్‌లో భారత్ ప్రయాణం

2012, 2014, 2016లో గ్రూప్ దశలోనే భారత జట్టు వెనుదిరిగింది. అయితే 2009, 2010 ప్రపంచకప్‌లో ఝులన్ కెప్టెన్సీలో భారత్ సెమీ-ఫైనల్ వరకు చేరింది. అనంతరం హర్మన్‌ప్రీత్ టీ20 ఫార్మాట్ కెప్టెన్‌గా బాధ్యతలు అందుకుంది. ఆమె కెప్టెన్సీలో భారతదేశం 2018, 2023లో సెమీ-ఫైనల్‌కు చేరుకుంది. అయితే వరుసగా ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా చేతిలో ఓడిపోయింది.

టైటిల్‌కి ఒక్క అడుగు దూరంలో హర్మన్‌ప్రీత్ సారథ్యంలో భారత్ మొట్టమొదటిసారి 2020 టీ20 ఉమెన్స్ వరల్డ్ కప్‌లో ఫైనల్ చేరింది. %వీజ+%లో జరిగిన టైటిల్ పోరులో ఆస్ట్రేలియా చేతిలో ఓడిపోయింది.

తొమ్మిది టీ20 వరల్డ్‌కప్‌లు ఆడిన హర్మన్‌ప్రీత్


హర్మన్‌ప్రీత్ చాలా కాలంగా టీ20 క్రికెట్‌లో రాణిస్తోంది. తొమ్మిది టీ20 ఎడిషన్‌లలో ఆడిన మొట్టమొదటి భారత ప్లేయర్‌గా రికార్డు అందుకుంది. 2009 నుంచి తొమ్మిది టీ20 ప్రపంచ కప్‌లు ఆడిన ప్లేయర్లు ప్రపంచంలో ఆరుగురు మాత్రమే ఉన్నారు. వీరిలో సోఫీ డివైన్, సుజీ బేట్స్, ఎల్లీస్ పెర్రీ, స్టాఫైన్ టేలర్, చమరి ఆటపట్టు సరసన హర్మన్‌ప్రీత్ కూడా ఉంది. హర్మన్‌ప్రీత్ అత్యధిక ఉమెన్స్ టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన(174), కెప్టెన్సీ చేసిన(119) రికార్డును కూడా సొంతం చేసుకుంది.






# బ్లాక్ అవుట్ ఫిట్‌లో సంయుక్త : గ్లామర్, గ్రేస్‌కి న్యూ డెఫినిషన్!





సౌత్ ఇండస్ట్రీలో తన ప్రత్యేకతను చాటుకుంటూ వరుస విజయాలతో దూసుకెళ్తున్న నటి సంయుక్త మీనన్, ఇటీవల సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి. బ్లాక్ స్టైలిష్ అవుట్‌ఫిట్‌లో, స్టన్నింగ్ లుక్‌తో ఆమె ఇచ్చిన ఫోజులు అభిమానుల మనసును దోచుకుంటున్నాయి. సమకాలీన ఫ్యాషన్‌కి సరికొత్త నిర్వచనం ఇస్తూ సంయుక్త ఈ సారి కూడా తన ప్రత్యేకతను మరోసారి నిరూపించింది. ఆమె ధరించిన బ్లాక్ టాప్, స్కర్ట్ లుక్ హుందాగా, క్లాసీగా కనిపిస్తుంది. ఈ ఫోటో షూట్‌లో ఫ్యాషన్ స్టైలిస్ట్ శ్రుతి మంజరి ఆధ్వర్యంలో ఈ లుక్ డిజైన్ చేయబడింది. ఆమె వేసిన డిజైనర్ అవుట్‌ఫిట్‌లో సంయుక్త మోడ్రన్ ఫ్యాషన్ ట్రెండ్‌ను ప్రతిబింబిస్తుంది. అంతేకాకుండా, ఫోటోగ్రాఫర్ ఇషాన్ నిఖిల్ గిరి ఈ ఫోటోలను తన ప్రత్యేకమైన టెక్నిక్‌తో అందంగా క్యాప్చర్ చేశారు. ఫోటోలో బ్లాక్ కలర్ మోడ్రన్ టాప్, స్టైలిష్ స్కర్ట్‌తో పాటు మెరిసే బ్రేస్లెట్, సింపుల్ బ్లాక్ బ్లేజర్‌తో సెన్సేషన్ క్రియేట్ చేస్తూ కనిపిస్తుంది సంయుక్త. ఈ ఫోటోలు పోస్ట్ చేసిన వెంటనే నెటిజన్లు, అభిమానులు సంయుక్తకు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. సాంప్రదాయ లుక్‌లో మాత్రమే కాకుండా, మోడ్రన్ స్టైల్స్‌లో కూడా సంయుక్త చాలా స్టన్నింగ్‌గా కనిపిస్తుందని నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. ఇక కెరీర్ పరంగా చూసుకుంటే, సంయుక్త ప్రస్తుతంపెద్ద సినిమాలతో బిజీగా ఉంది. నిఖిల్ సరసన 'స్వయంభూ' చి పలు త్రంలో నటిస్తుండగా, మలయాళంలో మోహన్‌లాల్ సరసన 'రామ్' సినిమాలో కీలక పాత్ర పోషిస్తోంది. అలాగే, బాలీవుడ్‌లో 'మహారాగ్ని' సినిమాతో కూడా సంయుక్త ఎంట్రీ ఇవ్వబోతుండటం విశేషం.

# ఒక్క క్షణం మతి పోగొట్టిన నటవారసురాలు





సారా అలీఖాన్ - అందం.. ప్రతిభ.. అణకువ.. ఇలా ఏ కోణంలో చూసినా ది బెస్ట్ ఇన్ బాలీవుడ్. మామ్ అమృతను పోలి ఉండే సారా, పాపా సైఫ్ సలహాతో చిత్రసీమలో ఒక్కో మెట్టు ఎక్కుతూ స్టార్ డమ్ అందుకునే దిశగా సాగుతోంది. ఇప్పటికే తాను నటించిన సినిమాలతో నటిగా పేరు తెచ్చుకుంది. మరోవైపు ఫ్యాషన్ అండ్ ట్రెండ్స్ లోను ట్రెండ్ సెట్టర్ గా మారుతోంది. నిరంతరం సామాజిక మాధ్యమాల్లో సారా అలీఖాన్ ఫోటోషూట్లు వైరల్ అవుతూనే ఉన్నాయి. తాజాగా అద్భుతమైన అబుజానీ సందీప్ కోస్లా డిజైనర్ గౌనులో సారా కనిపించింది. గోల్డెన్ గౌను కాంబినేషన్ యాక్సెసరీస్‌లో రెట్రో గ్లామర్‌ను వెదజల్లుతూ కనిపించింది సారా. వెండి ఒత్తులతో మిరుమిట్లు గొలిపేలా అందంగా అలంకరించిన ఆకర్షణీయమైన గోల్డెన్ గౌనులో అద్భుతమైన రూపంతో సారా అభిమానులను థ్రిల్ చేసింది. సారా ధగధగా మెరిసే వెండి డిజైన్లతో అలంకరించిన స్లీవ్‌లెస్ గోల్డెన్ గౌనులో ఓపెన్ హిప్ ..థై స్లిట్ లుక్ తో గుబులు రేపింది. బాహ్య అంతరిక్షంలో నాట్ అవుట్ ఆఫ్ ప్లేస్ అని దీనికి క్యాప్షన్ ఇచ్చింది. సారా ఈ కొత్త లుక్ లో హెడ్ టర్నర్ గా నిలిచింది. ఇన్‌స్టాగ్రామ్‌లో 45.8 మిలియన్ల మంది అనుచరులకు ఇది స్పెషల్ ట్రీట్ గా మారింది. సైఫ్ అలీ ఖాన్ - అమృతా సింగ్ ల కుమార్తె సారా అలీఖాన్. కానీ ఆమె తల్లిదండ్రులు 2004లో విడిపోయారు. తనకు ఇబ్రహీం అనే తమ్ముడు ఉన్నాడు. సారా 2018లో దివంగత నటుడు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్‌తో కలిసి అభిషేక్ కపూర్ రొమాంటిక్ ఇంటర్-ఫెయిత్ లవ్ స్టోరీ %-%కేదార్‌నాథ్%-%లో నటించింది. ఆ తర్వాత రోహిత్ శెట్టి దర్శకత్వం వహించిన యాక్షన్ చిత్రం %-%సింబా%-%లో నటించింది. రోహిత్ శెట్టి పిక్చర్స్, రిలయన్స్ ఎంటర్‌టైన్‌మెంట్, ధర్మ ప్రొడక్షన్స్ ఈ సినిమాని నిర్మించాయి. ఈ చిత్రంలో రణ్‌వీర్ సింగ్, సోనూ సూద్ కీలక పాత్రలు పోషించగా, అజయ్ దేవగణ్ తన %-%సింగం%-% పాత్రతో అతిథిగా కనిపిస్తాడు. లవ్ ఆజ్ కల్, కూలీ నంబర్ 1, అత్రంగి రే, గ్యాస్‌లైట్, జరా హాట్కే జరా బచ్కే, మర్డర్ ముబారక్ వంటి సినిమాల్లో కూడా భాగమైంది. 1942లో భారతదేశ స్వాతంత్ర్య పోరాటం చుట్టూ తిరిగే చారిత్రాత్మక జీవితచరిత్ర చిత్రం %-%ఏ వతన్ మేరే వతన్%-%లో సారా చివరిసారిగా ఉషా మెహతాగా కనిపించింది. దీనిని కన్నన్ అయ్యర్ రచించి దర్శకత్వం వహించారు. కరణ్ జోహార్ నిర్మించారు, ఇందులో ఇమ్రాన్ హష్మి, అలెక్స్ ఓ నెల్ కూడా నటించారు. ఈ చిత్రం అమెజాన్ ప్రైమ్ వీడియోలో ప్రసారం అవుతోంది. సారా నటించిన %-%మెట్రో... ఇన్ డినో%-, -%స్కై ఫోర్స్%-, -%ఈగిల్%-% విడుదలకు రావాల్సి ఉంది.

# మృణాల్ అల్ట్రా గ్లామర్.. ఆ డ్రెస్సుకే అందం వచ్చింది








సీతారామం మూవీతో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టిన అందాల భామ మృణాల్ ఠాకూర్, ఈ బ్యూటీ మొదటి చిత్రంతోనే తన అందం, అభినయంతో ఆడియన్స్‌ని ఆకట్టుకుంది. తెలుగు ప్రేక్షకులు ఈ సినిమా తర్వాత మృణాల్ ఠాకూర్‌కు అభిమానులుగా మారారు. ఇటీవల, హాయ్ నాన్న సినిమాతో మరోసారి అద్భుతమైన పెర్ఫార్మెన్స్ చూపించి, రెండో బ్లాక్‌బస్టర్ హిట్‌ను తన ఖాతాలో వేసుకుంది. అయితే ఆ తరువాత వచ్చిన ఫ్యామిలీ స్టార్ మాత్రం డిజాస్టర్ అయ్యింది. ఇక టాలీవుడ్‌లో ఎక్కువగా మృణాల్‌ని పెర్ఫార్మెన్స్ పరంగా ట్రెడిషన్ అమ్మాయిలా బేస్డ్ క్యారెక్టర్స్‌లో చూస్తున్నాం. కానీ, రియల్ లైఫ్‌లో ఆమె పూర్తి భిన్నంగా ఉంటుంది. మృణాల్ ఠాకూర్‌ను ఇన్‌స్టాగ్రామ్‌లో ఫాలో అయ్యేవారికి ఆమె అల్ట్రా మోడ్రన్ లుక్‌తో కనిపిస్తుందనే విషయం తెలిసిందే. బాలీవుడ్‌లో కూడా ఆమె ఎక్కువగా బోల్డ్ పాత్రల్లో కనిపిస్తుంది. అలాగే కంటెంట్ బేస్డ్ కథలు బాలీవుడ్‌లో మృణాల్‌కి మంచి గుర్తింపును తీసుకొచ్చాయి. ప్రస్తుతం ఆమె చేతిలో పూజా మేరీ జాన్ అనే సినిమా ఉంది. దీనితో పాటు, తెలుగులో కూడా కొన్ని ప్రాజెక్ట్స్ చర్చల దశలో ఉన్నాయని సమాచారం. కోలీవుడ్ ఎంట్రీ కూడా దాదాపు ఖాయమని వినిపిస్తోంది. మృణాల్‌ఠాకూర్ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది. రెగ్యులర్‌గా గ్లామర్ ఫోటోషూట్స్‌ని ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేస్తూ ఉంటుంది. ఫ్యాషన్ ఈవెంట్స్‌లో మోడ్రన్ అవుట్‌ఫిట్‌లతో మృణాల్ సందడి చేస్తోంది. ఈ ఫోటోలు నిత్యం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంటాయి. ట్రెడిషనల్, క్యాజువల్ అవుట్‌ఫిట్స్ మృణాల్ ఠాకూర్ అందానికి పర్ఫెక్ట్‌గా సూట్ అవుతాయనే కామెంట్స్ వస్తున్నాయి. తాజాగా, మృణాల్ ఠాకూర్ ఐఫా ఈవెంట్ లో ఎల్లో కలర్ డ్రెస్ లో కనిపించింది. ఆమె షేర్ చేసిన ఫోటోలు ఇన్‌స్టాగ్రామ్‌లో వైరల్ అయ్యాయి. ఈ అవుట్‌ఫిట్‌లో ఆమె నవ్వుతో అందంగా కనిపిస్తోంది. చెవులకు మ్యాచింగ్ బుట్టలు ధరించి, గ్లామర్ కు నిలువెత్తు రూపంలా మృణాల్ ఠాకూర్ చూపరులను ఆకట్టుకుంటోంది.

# అందాల రాక్షసి బికినీ షో



నార్త్ లో బుల్లి తెర ప్రేక్షకులను మెప్పించిన ముద్దుగుమ్మ మౌని రాయ్. సుదీర్ఘ కాలం పాటు టీవీ సిరీస్ లు, షో లు చేయడం ద్వారా హీరోయిన్ రేంజ్ గుర్తింపును సొంతం చేసుకున్న మౌనీ రాయ్ ఈ మధ్య కాలంలో చాలా తక్కువ సమయంలోనే బాలీవుడ్ లో మోస్ట్ పాపులారిటీని సొంతం చేసుకుంది. హీరోయిన్ గానే కాకుండా కీలక పాత్రల్లో నటిస్తూ, విలన్ వేషాలు వేస్తూ కన్నులు విందు చేస్తుంది. ఆ మధ్య బ్రహ్మాత్సవం సినిమాలో రాక్షసి పాత్రలో నటించి విలనిజంతో మెప్పించి అందాల రాక్షసి అంటూ పేరు దక్కించుకున్న మౌని రాయ్ సోషల్ మీడియాలో రెగ్యులర్ గా అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా సముద్ర అందాలను చూపిస్తూ, బికినీలో తన అందాన్ని చూపించడం ద్వారా వైరల్ అయింది. ఈమె వీడియో షేర్ చేయడం తో పాటు, అందులో బికినీతో ఫోటోలకు ఫోజ్ ఇవ్వడం వల్ల అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ స్థాయిలో అందాల ఆరబోత చేసిన ఈ అమ్మడికి అంతా కూడా ఫిదా అవుతున్నారు. ఈ స్థాయి అందంగా ఉన్న మౌనీ రాయ్ ని ఇన్నాళ్లు బాలీవుడ్ మిస్ అయిందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తూ ఉంటే, ఇప్పటికి అయినా వరుసగా సినిమా ఆఫర్లు వస్తే బాగుంటుంది అనే అభిప్రాయంను చాలా మంది వ్యక్తం చేస్తున్నారు. నెట్టింట అందుకు సంబంధించిన స్టిల్స్ వైరల్ అవుతున్నాయి. మౌనిరాయ్ ఈమధ్య కాలంలో వరుసగా మూడు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ మూడు సినిమాలతోనూ మెప్పించింది. వచ్చే ఏడాదిలోనూ ఈమె నటిస్తున్న రెండు మూడు సినిమాలు ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇదే సమయంలో మరికొన్ని సినిమాలకు సైతం మౌని రాయ్ సైన్ చేసిందని తెలుస్తోంది. ఈ స్థాయిలో వరుసగా సినిమాలు చేస్తున్న మౌని రాయ్ తాజాగా బికినీ అందాలతో మతి పోగొట్టింది. ఇంతటి అందం కేవలం మౌని రాయ్ కే సాధ్యం అన్నట్లుగా ఆమె ఫ్యాన్స్ తెగ కామెంట్స్ చేస్తున్నారు. మౌని రాయ్ నాలుగు పదుల వయసుకు చేరువ అయినా పాతికేళ్ల పడుచు అమ్మాయి అన్నట్లుగానే అందంగా ఉందంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో రెగ్యుతాజాగా మరోసారి పాతికేళ్ల పడుచు అమ్మాయిలను లర్ గా ఈమె అందాల ఆరబోత ఫోటోలు వైరల్ అవుతూనే ఉయిల..ను లర్ గా ఈమె అందాల ఆరబోత ఫోటోలు వైరల్ అవుతూనే న్నాయి. సైతం పక్కకు నెట్టే విధంగా చాలా అందంగా బికినీ లో ఫోజ్ ఇచ్చింది. పదేళ్లుగా ఇండస్ట్రీలో ఈమెకు సరైన ఆఫర్లు రాక పోవడం విడ్డూరంగా ఉందని కొందరు కామెంట్స్ చేస్తే మరికొందరు మాత్రం ఇకపై అయినా ఈమెకు మంచి ఆఫర్లు వస్తాయేమో చూడాలని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.